# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 305, | పేజీలు -12 | బుధవారం - 10 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## హింసాత్మకంగా నేపాల్...

### ఇండియా-నేపాల్ బోర్డర్ లో హైఅలర్ట్ ప్రకటించిన కేంద్రం



పొరుగు దేశం నేపాల్‌లో తీవ్ర రాజకీయ అశాంతి

అవినీతికి వ్యతిరేకంగా యువత ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలు

## జీఎస్టీ ఎఫెక్ట్.. పాత స్టాక్ ధరలపై

# కేంద్రం కీలక నిర్ణయం



పాత స్టాక్‌పై కొత్త ఎమ్మార్పీ ముద్రణకు కంపెనీలకు ప్రభుత్వ అనుమతి

డిసెంబర్ వరకు పాత ప్యాకేజింగ్ వాడుకునేందుకు వెసులుబాటు

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇస్రో సేవలు...

### 400 మంది శాస్త్రవేత్తల అవిశ్రాంత సేవ

ఆపరేషన్ సిందూర్ రహస్యాలను వెల్లడించిన ఇస్రో చైర్మన్ నారాయణన్



దేశ భద్రత కోసం అహోరాత్రులు పనిచేసిన 400 మంది శాస్త్రవేత్తలు

ఆపరేషన్ సమయంలో 24 గంటలు సేవలందించిన భారత ఉపగ్రహాలు



## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం

- పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారని వెల్లడి
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కాంగ్రెస్‌లో చేరిన వారు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థలో ఉన్నారని వ్యాఖ్య

## తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి మద్దతు ఇవ్వాలి

- రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మాణం
- ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారు
- 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం
- 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుంది



హైదరాబాద్: తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు మిగతా.. 2లో

## ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలకు

# సీఎం రేవంత్ దిశానిర్దేశం

### ఉపరాష్ట్రపతి ఎన్నిక..



- ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ వేళ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి
- ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు కూడగట్టే ప్రయత్నం
- రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలతో అల్పాహార భేటీ, ఓటింగ్‌పై మార్గనిర్దేశం
- ఓటింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయం
- ఎన్డీఏ అభ్యర్థికే టీడీపీ, జనసేన, వైసీపీ మద్దతు

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మకాం వేశారు. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న తెలుగు వ్యక్తి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డికి మద్దతు కూడగట్టేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగారు. అయితే, తెలుగు ఆత్మగౌరవం నినాదంతో ఆయన చేసిన విజ్ఞప్తికి తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన పార్టీల నుంచి మద్దతు లభించలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు ముందు, మంగళవారం ఉదయం తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు వేసే ప్రక్రియపై వారికి దిశానిర్దేశం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. సోమవారం రాత్రే ఢిల్లీ చేరుకున్న రేవంత్, ఇండియా కూటమిలో లేని పార్టీల ఎంపీలను సంప్రదించి, సుదర్శన్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని కోరినట్లు సమాచారం. గతంలో ఎన్టీఆర్ ఇచ్చిన తెలుగు ఆత్మగౌరవం నినాదాన్ని గుర్తుచేస్తూ, తెలుగు వ్యక్తికి దక్కుతున్న ఉన్నత పదవికి పార్టీలకు అతీతంగా మద్దతివ్వాలని రేవంత్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, వెంకయ్యనాయుడు వంటి వారికి తెలుగువారంతా ఏకతాటిపై నిలిచిన మిగతా.. 2లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు

- సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారన్న కవిత
- సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించిన బీఆర్ఎస్

## 13న బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఏపీ, తెలంగాణలో ఐదు రోజులపాటు కుండపోత వర్షాలు

నేటీ నుంచి 15 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు



వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇప్పటికే మోస్తరు వర్షాలు

## నేపాల్ లో రాజకీయ సంక్షోభం... ప్రధాని ఓలీ రాజీనామా

### తీవ్ర నిరసనల మధ్య నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా



సోషల్ మీడియాపై నిషేధంతో మొదలైన ఆందోళనలు

హింసాత్మక ఘటనల్లో 19 మంది మృతి, 400 మందికి గాయాలు

ప్రభుత్వ భవనాలకు, ప్రధాని నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు

పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగిన సైన్యం

## అనంతపురంలో నేడు కూటమి 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభ

అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభ...



ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత

హాజరుకానున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## తొలి త్రైమాసికంలో

# రెండంకెల వృద్ధి...

### తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్



అమరావతి: సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని మిగతా.. 2లో

## మీకు లక్షల్లో మెజారిటీ

# ఎలా వస్తోంది?..

- కేంద్రమంత్రిని ఆసక్తిగా అడిగిన లోకేశ్!
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- నిత్యం ప్రజలతో మమేకం కావడమేనని బదులిచ్చిన కేంద్రమంత్రి
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ



అమరావతి: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. మిగతా.. 2లో

## 13న బంగాళాఖాతంలో అల్పపీడనం..

### ఏపీ, తెలంగాణలో ఐదు రోజులపాటు కుండపోత వర్షాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా రానున్న ఐదు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటన ప్రకారం 13వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఈ వాతావరణ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల వైపుగా కదిలే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో రేపటి నుంచి 15వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. కొన్ని చోట్ల కుండపోత వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని, వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ నెల 14వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ సహా పలు జిల్లాల్లో ఈ వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. గడిచిన 24 గంటల వ్యవధిలో ఇప్పటికే వరంగల్, హనుమకొండ, ములుగు జిల్లాల్లో మోస్తరు వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. వరంగల్‌లో అత్యధికంగా 5.92 సెంటీమీటర్ల వర్షం కురవగా, ఖిల్లా వరంగల్‌లో 5.57 సెం.మీ., గీసుకొండలో 4.50 సెం.మీ. వర్షపాతం రికార్డయింది.

## అనంతపురంలో నేడు కూటమి

## 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభ

అనంతపురం: అనంతపురం వేదికగా బుధవారం జరగనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభకు సర్వం సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఆమె, భద్రతాపరమైన అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దని అధికారులను హోంమంత్రి అనిత గట్టిగా ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సభకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేదిక నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటు వంటి అంశాలపై కూడా అధికారులకు కీలక సూచనలు చేశారు. బుధవారం మధ్యాహ్నం జరగనున్న ఈ విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర కూటమి పార్టీల ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ప్రముఖుల పర్యటన, భారీ జనసమీకరణ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

## నేపాల్ లో రాజకీయ సంక్షోభం... ప్రధాని ఓలీ రాజీనామా

నేపాల్: హిమాలయ దేశం నేపాల్‌లో యువతరం ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధంతో మొదలైన నిరసనలు.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. రెండు రోజులుగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోగా, 400 మందికి పైగా గాయపడ్డారు. 'సోషల్ మీడియాపై నిషేధాన్ని ఆపండి, అవినీతిని ఆపండి' అంటూ వేలాది మంది యువత సోమవారం వీధుల్లోకి వచ్చారు. 24 గంటల్లోనే ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండు వీధులు రణరంగాన్ని తలపించాయి. నిరసనకారులు పార్లమెంటుతో పాటు ప్రధాని ఓలీ, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ప్రైవేట్ నివాసాలకు నిప్పుపెట్టారు. ఎదురొచ్చిన పోలీసులతో ఘర్షణకు దిగుతూ, ప్రభుత్వ వాహనాలను తగలబెట్టారు. నిజానికి ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ఈ ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, యువత శాంతించలేదు. నిరసనల సందర్భంగా 19 మంది పౌరులు మృతి చెందడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వంలో పెరిగిపోయిన అవినీతి, బంధుప్రీతికి వ్యతిరేకంగా యువత తమ నిరసనను కొనసాగించింది. అధికారంలో ఉన్నవారి పిల్లలకు అన్యాయంగా అవకాశాలు కల్పిస్తున్నారంటూ '#NepoBabies' హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. ప్రధాని రాజీనామా చేసినప్పటికీ, దేశంలో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రభుత్వం నడుస్తున్నా, త్వరలోనే అది కూడా కూలిపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సైన్యం పాలన చేపట్టవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి



గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, వెంకయ్యనాయుడు వంటి వారికి తెలుగువారంతా ఏకతాటిపై నిలిచిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే, రేవంత్ రెడ్డి పిలుపునకు ఇతర పార్టీల నుంచి సానుకూల స్పందన రాలేదు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించింది. మరోవైపు, ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీఏలో భాగస్వాములు కావడంతో తమ కూటమి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్‌కే మద్దతు ఇస్తున్నాయి. ప్రతిపక్ష వైసీపీ కూడా ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ప్రకటించింది. తెలంగాణలో కులగణనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి సుదర్శన్ రెడ్డి నేతృత్వం వహించారు. ఆయన్ను ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక చేయడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీకి 8 మంది లోక్‌సభ సభ్యులు, ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఏపీ నుంచి పార్లమెంటులో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేదు.

## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?..

మొదటి పేజి తరువాయి




"పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర-వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కొవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

## తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి మద్దతు ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి



తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి కి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నార్త్ బ్లాక్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి గారు వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రి కి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని నిర్మలా సీతారామన్ గారిని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కోరారు. గత ప్రభుత్వంలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి గారు చేసిన విజ్ఞప్తులపై నిర్మలా సీతారామన్ గారు సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి గారితో పాటు కేంద్ర మంత్రి గారిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి గారు, పోరిక బలరాం నాయక్ గారు, సురేశ్ షెట్కార్ గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.

## తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

మొదటి పేజి తరువాయి

తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

అధికారులు తెలిపిన వివరాలు...

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## నడ్డాకు చంద్రబాబు ఫోన్... భారీగా యూరియా కేటాయిస్తూ జీవో జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను నివారించేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేరుగా రంగంలోకి దిగారు. ఎరువుల సరఫరాపై సమీక్ష నిర్వహిస్తున్న సమయంలోనే కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆయన ఫోన్ చేసి, తక్షణమే యూరియాను కేటాయించాలని కోరారు. కాకినాడ పోర్టుకు చేరుకోనున్న నౌక నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అత్యవసరంగా యూరియా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తికి కేంద్రమంత్రి నడ్డా వెంటనే సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు తక్షణమే 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చొరవతో కేంద్రం నుంచి కేటాయింపులు జరగడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. కేటాయించిన యూరియాను యుద్ధప్రాతిపదికన అవసరమైన జిల్లాలకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యూరియాను ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా కేంద్రమంత్రితో మాట్లాడటం వల్లే ఈ కేటాయింపు సాధ్యమైందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు కూడా రాష్ట్రానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించిందని, కాబట్టి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పాలని వ్యవసాయ అధికారులకు ఆయన సూచించారు.

## ఆర్ఎస్ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు: షర్మిల

అమరావతి: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏపీలోని ప్రధాన పార్టీల వైఖరిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలుగు వ్యక్తి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా, బీజేపీ-ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు తెలుగు జాతికి తీరని ద్రోహం చేశాయని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ చర్యను తెలుగు జాతికి చీకటి రోజుగా ఆమె అభివర్ణించారు. "తెలుగు జాతికి నేడు చీకటి రోజు. ఆత్మగౌరవమే అజెండా అని టీడీపీ, పదవుల కన్నా జాతి ప్రయోజనం ముఖ్యమని జనసేన, తెలుగే లెస్స అని చిలక పలుకులు పలికిన వైసీపీ... తెలుగు జాతికి చేసింది నేడు తీరని ద్రోహం. రాజకీయాలకు అతీతంగా, అత్యున్నత పదవికి తెలుగు బిడ్డ పోటీ పడితే, ఆర్ఎస్ఎస్ వాదికి ఓటు వేయించిన మూడు పార్టీల అధ్యక్షులు చరిత్రహీనులు. తెలుగు ప్రజల ప్రయోజనాల కన్నా.. స్వలాభమే ధ్యేయంగా.. మత పిచ్చి మోదీ గారికి మోకాళ్లొత్తడమే లక్ష్యంగా టీడీపీ, వైసీపీ, జనసేన చేసిన నీచ రాజకీయాలను చరిత్ర ఎన్నటికీ క్షమించదు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ-ఆర్ఎస్ఎస్ అభ్యర్థికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ఓటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి ఓటు వేయకపోవడం అత్యంత బాధాకరం. తెలుగు పార్టీలు తెలుగు బిడ్డకు మద్దతుగా నిలవకపోవడం అత్యంత దురదృష్టకరం. జాతీయ స్థాయిలో తెలుగు జాతికి జరిగిన ఘోర అవమానం. చంద్రబాబు గారిని, జగన్ మోహన్ రెడ్డి గారిని, పవన్ కల్యాణ్ గారిని సూటిగా ప్రశ్నిస్తున్నాం. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కంటే మోదీ గారితో స్వప్రయోజనమే మీకు ముఖ్యమా...? పోటీలు పడి మోదీ దగ్గర మోకరిల్లాల్సిన ఖర్మ ఎందుకు పట్టింది..? రాష్ట్రానికి బీజేపీ చేసిన మోసం మీకు కనిపించలేదా...? 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి గొంతు కోసిన విధానం గుర్తుకు రాలేదా...? ఢిల్లీని మించిన రాజధాని కడతామని 11 ఏళ్లుగా దగా పడ్డామని అనిపించలేదా...? రాష్ట్ర జీవనాడి పోలవరంలో జీవం తీసేస్తే మీలో చలనం లేదా...? విశాఖ స్టీల్ ను పబ్లిక్ గా అమ్ముతుంటే మీకు రోషం లేదా...? దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. మీరు ఎలాగో కీలుబొమ్మలు... కనీసం సుదర్శన్ రెడ్డి గారిని గెలిపించుకుంటే రాష్ట్రం గురించి అడిగే స్వరం ఢిల్లీలో ఉండేదన్న సోయి లేకపోవడం బాధాకరం. కూటమి పార్టీలతో తోడుగా పోటీపడి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసినందుకు వైసీపీ సిగ్గుపడాలి. ప్రతిపక్షంలో ఉంటూ, ప్రతిపక్షాల అభ్యర్థిని కాదని అధికార పక్షానికి మద్దతు ఇవ్వడం ప్రపంచంలోనే ఇదొక వింత. ఇక రాష్ట్రంలో వైసీపీకి ప్రతిపక్షం, ప్రజల పక్షం అని చెప్పుకోవడానికి అర్హత లేదు. అపోజిషన్ ముసుగులో రాష్ట్రంలో జగన్ గారు కూడా బీజేపీ పక్షమే. బీజేపీకి అవసరమైనపుడు పనికొచ్చే పక్షమే. ఐదేళ్లలో దోచుకున్నది దాచుకోవడానికి కేంద్రానికి బానిస అయ్యారు. కేసులకు భయపడి మోదీ గారికి దాసోహం అన్నారు. తనను తాను రక్షించుకునేందుకు దత్తపుత్రుడిగా అవతారం ఎత్తి తెలుగు జాతికి జగన్ గారు నేడు చేసింది తీరని ద్రోహమే" అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.

## రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు: నారా లోకేశ్

అమరావతి: తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. "రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ బాధ ఇప్పటికీ మిగిలే ఉంది... అయినప్పటికీ మా సంకల్పం మరింత బలపడింది. ఆయన ధైర్యం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అచంచలమైన నమ్మకం... న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తోంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు.

## హింసాత్మకంగా నేపాల్...

### ఇండియా-నేపాల్ బోర్డర్ లో హైఅలర్ట్ ప్రకటించిన కేంద్రం

ఢిల్లీ: పొరుగు దేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. అవినీతికి వ్యతిరేకంగా యువత ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త నిరసనలతో నేపాల్ అట్టుడుకుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇండియా-నేపాల్ సరిహద్దు వెంబడి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, నేపాల్‌లో నివసిస్తున్న భారత పౌరులకు కీలక సూచనలు జారీ చేసింది. నేపాల్‌లో అవినీతికి వ్యతిరేకంగా, గతంలో విధించిన సోషల్ మీడియా నిషేధానికి నిరసనగా యువత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో, అక్కడి ప్రభుత్వం రాజధాని ఖాట్మండు సహా పలు ప్రధాన నగరాల్లో కర్ఫ్యూ విధించింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో ఉన్న పానీటంకి ఇండియా-నేపాల్ సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద భద్రతను గణనీయంగా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు గస్తీని ముమ్మరం చేశామని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని జిల్లా ఎస్పీ ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు. "సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక పోలీస్ పోస్ట్ ఏర్పాటు చేసి బలగాలను మోహరించాం. భద్రతా ఏజెన్సీలు, నేపాల్ పోలీసుల సహకారంతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం" అని ఆయన వివరించారు. మరోవైపు, నేపాల్‌లోని పరిణామాలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో చోటుచేసుకుంటున్న సంఘటనలను నిశితంగా గమనిస్తున్నామని, నిరసనల్లో పలువురు యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. "నేపాల్‌లోని భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారులు జారీ చేసే మార్గదర్శకాలను, సూచనలను తప్పనిసరిగా పాటించాలి" అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. సన్నిహిత పొరుగు దేశంగా, నేపాల్‌లో అన్ని వర్గాలు సంయమనం పాటిస్తూ, శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నట్లు భారత్ తన ప్రకటనలో పేర్కొంది.

## జీఎస్టీ ఎఫెక్ట్.. పాత స్టాక్ ధరలపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ఇటీవల చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో వినియోగదారులకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్లో ఇప్పటికే ఉన్న, విక్రయం కాని పాత నిల్వలపై సవరించిన గరిష్ఠ చిల్లర ధరను (ఎమ్మార్పీ) ముద్రించుకునేందుకు కంపెనీలకు అనుమతినిచ్చింది. అంతేకాకుండా, పాత ప్యాకేజింగ్ మెటీరియల్‌ను ఈ ఏడాది డిసెంబర్ వరకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తమ వద్ద పేరుకుపోయిన పాత నిల్వలను విక్రయించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వారు చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఈ అనుమతి ఇవ్వకపోతే దేశవ్యాప్తంగా దాదాపు రూ. 2,000 కోట్లకు పైగా విలువైన ప్యాకేజింగ్ సామగ్రి వృథా అయ్యేదని కంపెనీలు ఆందోళన వ్యక్తం చేశాయి. తమ వద్ద సాధారణంగా రెండు నుంచి మూడు నెలల సరుకు నిల్వ ఉంటుందని, వాటిపై పాత ఎమ్మార్పీ ముద్రించి ఉంటుందని పరిశ్రమల సంఘాల ద్వారా ప్రభుత్వానికి విన్నవించాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్రం, పాత నిల్వలపై స్టిక్కర్లు లేదా స్టాంపుల ద్వారా కొత్త ధరలను ముద్రించుకోవచ్చని స్పష్టం చేసింది. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా అందిస్తామని, ప్యాకేజింగ్ వృథా కాకుండా తక్కువ ఖర్చుతో దీనిని ఎలా అమలు చేయాలో పరిశీలిస్తున్నామని పార్లే ప్రొడక్ట్స్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ షా తెలిపారు. అదేవిధంగా అమూల్ సంస్థ కూడా ప్రకటనలు, డిస్కౌంట్ల ద్వారా పాత నిల్వలపై కూడా కొత్త ధరలు వర్తిస్తాయని వినియోగదారులకు తెలియజేస్తామని పేర్కొంది. ఇటీవల జీఎస్టీ మండలి తీసుకున్న నిర్ణయాలతో వెన్న, చీజ్, మిఠాయిలపై పన్ను 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. చాక్లెట్లు, బిస్కెట్లు, కాఫీ, ఐస్‌క్రీమ్‌లు, సబ్బులు, టూత్‌పేస్ట్ వంటి అనేక వస్తువులపై పన్ను 18 శాతం నుంచి 5 శాతానికి చేరింది. ఈ పన్ను తగ్గింపు వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్లో డిమాండ్ పుంజుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇస్రో సేవలు... 400 మంది శాస్త్రవేత్తల అవిశ్రాంత సేవ

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కీలక పాత్ర పోషించిందని సంస్థ ఛైర్‌పర్సన్ వి. నారాయణన్ తొలిసారిగా వెల్లడించారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం కోసం 400 మందికి పైగా శాస్త్రవేత్తలు రాత్రింబవళ్లు పనిచేశారని ఆయన తెలిపారు. మంగళవారం ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నిర్వహించిన 52వ జాతీయ సదస్సులో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగినన్ని రోజులూ ఇస్రోకు చెందిన భూ పరిశీలన, కమ్యూనికేషన్ ఉపగ్రహాలు నిరంతరాయంగా పనిచేశాయని నారాయణన్ వివరించారు. జాతీయ భద్రతా సంస్థలకు అవసరమైన సమాచారాన్ని ఈ ఉపగ్రహాలు కచ్చితత్వంతో అందించాయని ఆయన వెల్లడించారు. ఈ సమయంలో డ్రోన్లు, క్షిపణులు, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'ఆకాశ్ తీర్' వంటి గగనతల రక్షణ వ్యవస్థలను విస్తృతంగా పరీక్షించారని, ఆధునిక యుద్ధ తంత్రంలో అంతరిక్ష రంగం యొక్క ప్రాముఖ్యతను ఇది స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ఇస్రో భవిష్యత్ ప్రణాళికల గురించి కూడా నారాయణన్ మాట్లాడారు. భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర "గగన్‌యాన్"ను 2027 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 7,700 భూస్థాయి పరీక్షలు పూర్తి చేశామని, వ్యోమగాములను పంపే ముందు మరో 2,300 పరీక్షలు నిర్వహించాల్సి ఉందని చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది డిసెంబర్‌లో తొలి మానవరహిత ప్రయోగం ఉంటుందని, ఆ తర్వాత మరో రెండు మానవరహిత ప్రయోగాలు పూర్తి చేసి, వ్యోమగాములతో కూడిన యాత్రలు చేపడతామని స్పష్టం చేశారు. 2035 నాటికి పూర్తిగా భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) ఏర్పాటు చేయాలని, అలాగే 2040 నాటికి భారత వ్యోమగామిని చంద్రుడిపైకి పంపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించారని ఇస్రో ఛైర్మన్ గుర్తుచేశారు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా ఇస్రో ప్రణాళికలతో ముందుకు సాగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం

హైదరాబాద్: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన పదిమంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్వయంగా చెప్పారని, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడి ప్రకటనను తాము సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళతామని ఆయన స్పష్టం చేశారు. జడ్చర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిపై చర్యలు తీసుకోవడానికి శాసనసభాపతి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కూడా అంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆమె అన్నారు. అయితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఆమె ఇంకా మాట్లాడుతూ, కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకువెళతామని ఆమె అన్నారు. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నామని అన్నారు. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఆమె అన్నారు. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పనిచేశామని, ఇక ముందు కూడా పనిచేస్తామని కవిత అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## ఏపీ అభివృద్ధి పరుగులు పెడుతోంది.. చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రశంసలు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రశంసలు కురిపించారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని, చంద్రబాబు వాటిని సమర్థంగా వినియోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిందని, పరిస్థితి పూర్తిగా తలకిందులైందని అన్నారు. "గతంలో ఏపీలో ఆస్తులు అమ్ముకుని హైదరాబాద్ వచ్చేవారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. తెలంగాణకు చెందినవారే ఇప్పుడు ఏపీలో ఆస్తులు కొంటున్నారు, వ్యాపారాలు చేస్తున్నారు" అని ఆయన వివరించారు. ప్రతి ఏటా తన పుట్టినరోజునాడు స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని మల్లారెడ్డి తెలిపారు. గతేడాది తాను యూనివర్సిటీలు కావాలని స్వామిని కోరుకున్నానని, ఇప్పుడు దేశంలోనే మూడు పెద్ద డీమ్డ్ యూనివర్సిటీలను నడుపుతున్నానని గుర్తు చేసుకున్నారు. అదే సమయంలో తెలంగాణలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన మాట్లాడారు. "కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలో దేశంలో ఎక్కడా జరగనంత అభివృద్ధి జరిగింది. కేటీఆర్ ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు ఆ పాత రోజులు తిరిగి వస్తాయి" అని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా అసెంబ్లీ లాంజ్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో,శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ,డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలాన్ని ఆయుధంగా మార్చుకున్న ప్రజా కవి కాళోజీ నారాయణ రావు

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా, వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగా రావు, ఎ.ఓ భూపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కొలనుపాక రవికుమార్ మాతృమూర్తి సరళ దేవి మృతి

పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). ఎం.వి.ఆర్ విద్యా సంస్థల అధినేత.. కొలనుపాక రవికుమార్ మాతృమూర్తి కొలనుపాక సరళా దేవి . పరమపదించడంతో.. నల్లగొండలోని వారి నివాసంలో



నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ.. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్.. మెరుగు గోపి, జమాల్ ఖాద్రి,37వ వార్డు ఇంచార్జ్ వీరముల్ల భాస్కర్ తదితరులు వెంట ఉన్నారు.

## ఎంపీ యూపీఎస్ స్కూల్లో సూధనపల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం......



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిలోకల్ గైడ్ :మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని ఎంపీ యూపీఎస్ ,సూదనపల్లిలో తెలంగాణ భాష దినోత్సవం కాళోజీ నారాయణ రావు జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజీ మన వరంగల్ జిల్లాలోని మడికొండ కావడం మనకు ఎంతో గర్వకారణం. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక.... నిరంకుశ నిజాం పాలనపై నిప్పులు చేరిగిన వీరుడు కాళోజీ! కాళన్న గొడవలు కాలానికి ఎదురీతలు.... ప్రాంత ప్రాంతేతరుల మోసాలే కాళన్న కవిత వస్తువులు.. కాళన్న ఒక్కొక్క మాట అవినీతిపరుల గుండెల్లో తూటా!.. అన్యాయం ఉన్నంతకాలం ఆరాధ్యుడు కాళోజి....అనే దిక్కార స్వరాన్ని చెప్పిన అభ్యుదయ కవి అతను..ఆ తర్వాత కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్,ఎండీ. అంజద్ పాషా, కే సారంగం, బి సరోజ, వి.శుభ, ఎ .ప్రగతి, బాలరాజు మరియు విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు

## సేవ చేయడం ఒక వరం అది అందరికి దొరకదు కల్వకుర్తి ఉప్పల వెంకటేష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : కల్వకుర్తి నియోజకవర్గం రాచుర్ గ్రామం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా గంగ దారి ఆంజనేయులు ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ నుండి సిమెంట్ ఇప్పించడం జరిగింది, నిరుపేద కుటుంబానికి చెందిన ఆంజనేయులు, కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపార ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సేవ చేసే అదృష్టం అందరికి రాదని ఆ అవకాశం దేవుడు నాకు ఇచ్చాడు అందుకే నాకు అవకాశం ఉన్నంతవరకు సేవ చేస్తూనే ఉంటానని అయన అన్నారు ఈ కార్యక్రమంలో రాచుర్ మాజీ %వీజ్్ష% వెంకటయ్య తూర్పు అంజయ్య,మాజీ జెడ్పిటిసి నరసింహ ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య వార్డు మెంబర్ నూకం కోటీశ్వర్, రవికుమార్, నరసింహ, వెంకటేష్ యాదవ్, కర్ణాకర్ రెడ్డి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ సేవా పక్షం స్థానిక సమస్యలపై అలాగే స్థానిక సంస్థల ఎన్నికల పై కార్యశాలను జయప్రదం చేయండి

పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు నాగర్ కర్నూల్ పట్టణంలో గల ఫంక్షన్ హాల్ ( కొల్లాపూర్ రోడ్) లోబిజెపి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది.. దానిలో భాగంగా జిల్లా సేవా పక్షం ( సేవ పక్వాడ్) స్థానిక సమస్యలపై మరియు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది..ఈ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది.అని నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి బొక్క నరసింహారెడ్డి , ఎన్నికల కన్వీనర్ ఎల్లేని సుధాకర్ రావు పాల్గొంటారు. అదే విధంగా అతిథులుగా మాజీ మంత్రి శ్రీ పోతుగంటి రాములు , మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి పాల్గొంటారుఅని తెలియజేశారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర పదదికారులు,జిల్లా పదదికారులు, వివిధ మోర్చాల రాష్ట్ర పదధికారులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, మోర్చల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ఇంచార్జీలు, సేవా పక్షం కి సంబంధించిన జిల్లా, మండల కమిటీలు, మాజీ లు, మాజీ లు , ఎన్నికల మండల ఇంచార్జిలు ఎన్నికల కోసం వేసిన కమిటీ), కోపరేటివ్ బ్యాంక్ కు ఎన్నికైన సొసైటీ సభ్యులు వీరంతా ఈ మీటింగ్ లో తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా పార్టీ ఆహ్వానం మేరకు అందరు హాజరు కావాలని కోరుతున్నట్లు అయన తెలిపారుమండల అధ్యక్షులు సేవ పక్షం కి సంబంధించిన కమిటిని ( కన్వీనర్, కో కన్వీనర్ మరియు యువ మోర్చా టీం) ఈ మీటింగ్ కి తప్పనిసరిగా తీసుకురావాలి.అని తెలిపారు.

## దొడ్ల రాధా రెడ్డి కి మల్టీపుల్ అవార్డు




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :గత సంవత్సరం నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా పని చేసి చక్కని సేవకార్యక్రమాలు నిర్వహించిన దొడ్ల రాధా రెడ్డి కి మల్టీపుల్ అవార్డు వరించింది. సోమవారం రాత్రి కొంపల్లి లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మల్టీపుల్ అవార్డ్స్ నైట్ లో మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లు బాబురావు, సునీల్ కుమార్ మరియు మల్టీపుల్ చైర్మన్ రాజిరెడ్డి, గవర్నర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, పాఠశాలలకు మంచినీటి ట్యాంకులు, అనాధ ఆశ్రమాలకు చేయూత, సరస్వతీ దేవాలయం లో లక్ష రూపాయలతో వాటర్ ప్యూరిఫైర్, సరైన సమయంలో డిస్ట్రిక్ట్ కి, ఇంటర్నేషనల్ కి సంబందించిన అన్ని రుసుములు చెల్లించడం, లయన్స్ డిస్ట్రిక్ట్ కు సపోర్ట్ మరియు అన్ని విభాగాలలో మొదటగా నిల్చినందుకు ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా రాధా రెడ్డి మాట్లాడుతూ చాలా తక్కువ మందిని వరించే ఈ అవార్డు కు నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషం కలిగించే విషయం అని, ఈ అవార్డు కు ఎంపిక చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియ చేశారు.నాకు అవార్డు రావడానికి కారణమైన నాగర్ కర్నూల్ క్లబ్ సభ్యులకు కూడా కృతజ్ఞతలు అని అన్నారు. మల్టీపుల్ స్థాయిలో అవార్డు పొందిన రాధా రెడ్డి ని మాజీ గవర్నర్ రాధాకృష్ణ ,డిస్ట్రిక్ట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ హాకీమ్ విశ్వప్రసాద్, మాజీ రీజియన్ చైర్మన్ లు తెప్ప శ్రీను, రాజవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు, ప్రస్తుత అధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్లబ్ సభ్యులు అభినందించారు.

## నానో యూరియా వాడకం ద్వారా అధిక దిగుబడి సేంద్రియ ఎరువులకు సమానమైన ప్రభావం

పర్యావరణ హితం, మట్టి సార పరిరక్షణ,

రైతుల్లో చైతన్యం రావాలి,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేట గ్రామంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంని, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%శా%. నానో యూరియా వాడకం వల్ల పంటల దిగుబడిలో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. నానోటెక్నాలజీ సహాయంతో తయారైన ద్రవ రూపంలోని ఈ ఎరువు పంటలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని, పంటల ఆరోగ్యం, ఉత్పత్తి నాణ్యతను పెంచడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. సాంప్రదాయ యూరియా వాడకం వల్ల పర్యావరణం, భూగర్భ జల వనరులు మరియు నేలకు నష్టం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. తక్కువ మొత్తంలో వాడే నానో యూరియా మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు. పంటలకు అధిక దిగుబడి మాత్రమే కాకుండా మెరుగైన పోషక విలువలు అందించడంలో కూడా నానో యూరియా ఉపయోగకరమని వివరించారు.నానో యూరియా ద్రవ రూపంలో ఉండటంతో రవాణా, నిల్వ చేయడం సులభతరమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నానో యూరియా వాడకాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. రైతులు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయని భావిస్తున్నారని, నానో యూరియా కూడా పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువుల మాదిరిగా పంటల పోషక విలువలను పెంచడంలో, నేల సారాన్ని కాపాడడంలో సహాయపడుతుందని అన్నారు.సంప్రదాయ యూరియా వాడకం వల్ల నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి వెళ్లిపోవడం, పొటాష్, ఫాస్పరస్ లభ్యత తగ్గడం జరుగుతుందని తెలిపారు. నానో యూరియా ఈ సమస్యలకు పరిష్కారం చూపుతుందని, నేల సారాన్ని కాపాడటానికి నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వాడకాన్ని రైతులు అవలంబించాల్సిన అవసరముందని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, మండల వ్యవసాయ అధికారులు రైతులు,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్ మైనారిటీ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన,

విద్యార్థుల సమస్యలు నేరుగా విన్న కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా,లోకల్ గైడ్ :నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు.కలెక్టర్ విద్యార్థులతో మమేకమై మంచిగా చదువుకోవాలని ఏరోజు పాఠాన్ని ఆరోజు పూర్తిగా వచ్చేంతవరకు నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధన అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం బాగుంటుందా మెనూ ప్రకారం పెడుతున్నారని కలెక్టర్ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు వండిన భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, అందులో ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను కూడా తనిఖీ చేశారు. భోజన సరఫరా విధానం, వంటగది నిర్వహణ, నిల్వ సదుపాయాలను పర్యవేక్షించారు. పాఠశాలలోని పలు విభాగాలను, సదుపాయాలను, పరిశీలించారు.కలెక్టర్, విద్యార్థుల సంఖ్యను, వారికి అందజేస్తున్న ఆహారం వివరాలను ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిలో ఉన్న కూరగాయలు, బియ్యం మరియు ఇతర వస్తువులను తనిఖీ చేసి, వాటి రికార్డులను స్టాక్ రిజిస్టర్తో పోల్చి చూసారు. భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పాటించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు, వంటగదిని ప్రతిరోజూ పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. తనిఖీల సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.



కలెక్టర్ ఈ అంశాలను విని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన 10వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు, వారి చదువు, అవసరాలు, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పూర్తి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. రోజువారీ పర్యవేక్షణలో భాగంగా పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్శన ముగిసిన అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్).నల్లగొండలోని సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ వేత్తగా ఆయన సేవలను గుర్తుచేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆయన గౌరవ సూచనగా తెలంగాణ భాషా దినోత్సవం గా ఆయన జయంతిని జరుపుకోవడం ప్రశంశించదగినదిగ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రం నరేష్, కృష్ణ, కిరణ్, అనిల్ మరియు సమితి సభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం: లోకల్ గైడ్ : ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఢిల్లీలో కొనసాగుతున్న పోలింగ్ మంగళవారం పార్లమెంట్ భవనంలోని ఎఫ్ 101లో ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ ఓటింగ్ ప్రక్రియలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలిసి పాల్గొని ఓటేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

## "రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు"

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ



ఖమ్మం జిల్లా కూసుమంచి: లోకల్ గైడ్ :కూసుమంచి : "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం%-%నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం%-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు.కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. "ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం" అని మంత్రి తెలిపారు.అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%శా% "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. "ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."

# పాలేరు నియోజకవర్గ చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత షూస్ పంపిణీ

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం**

**కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ**



కూసుమంచి/ఖమ్మం: లోకల్ గైడ్ :పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది.మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు.కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ " మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం"

# కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం నైనిషా ఫౌండేషన్ సెక్రటరీ సంతోష్ యాదవ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో ఉన్న కొత్తగట్ల గ్రామంలో దేరా గుడిసెలో నివసిస్తున్న మడకం పుల్లయ్య వృద్ధాప్యం వల్ల ఆర్థికంగా, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. వీరు కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ మురళికి ఏదో ఒక సహాయం అందించాలనే ఉద్దేశం ఆయన హృదయంలో మెలిగింది.వెంటనే పుల్లయ్య కుటుంబ పరిస్థితి గురించి నైనిశా ఫౌండేషన్ సెక్రటరీ, చర్ల కంప్యూటర్, మొబైల్ రిపేర్ షాపుకు చెందిన మట్టిపల్లి సంతోష్ యాదవ్ కి తెలిపారు. సంతోష్ యాదవ్ స్పందించి తనవంతుగా తమ నైనిషా ఫౌండేషన్ బృందంతో కలిసి కొత్తగట్ల గ్రామంలో ఉన్న మడకం పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు ఇవ్వడం అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తు నైనిషా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్ల మాజీ సర్పంచ్ మురళి, నైనిశా ఫౌండేషన్ సెక్రటరీ సంతోష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# .జిల్లాలో ఉన్న సైబర్ వారియర్స్ కి టీ షర్టులను అందజేసిన జిల్లా ఎస్పీ



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లాలో 22 పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ కానిస్టేబుల్స్ కి తెలంగాణ రాష్ట్రం ఆఫీస్ నుండి వచ్చిన సైబర్ వారియర్స్ టీ షట్ లను అందజేసి ఇప్పటినుండి సైబర్ వారియర్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ని కండక్ట్ చేసినప్పుడు సైబర్ వారియర్స్ టీ షర్టులను వేసుకొని మాత్రమే అవేర్నెస్ ప్రోగ్రాం చేయాలని జిల్లా ఎస్ పి రఘునాథ్ వైభవ్ గైక్వార్డ్అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ కేసెస్ ఎక్కువగా అవుతున్నాయి వాటి మీద అవగాహన కల్పించి ప్రజలకు న్యాయం చేకూరే విధంగా చేయాలని జిల్లాలో ఉన్న 22 మంది సైబర్ వారియర్స్ కి దిశా నిర్దేశాలు చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సీఐ ఉపేందర్ రావు మరియు ఎస్బిసిఐ కనకయ్య ఎస్సై ఉమాదేవి తో పాటు జిల్లా సైబర్ వారియర్ రవి మరియు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొనడంజరిగింది

# యుద్ధ ప్రాతిపదికన రోడ్లు, డ్రైనేజీ మరమ్మతులు చేయాలి : సీపీఐ




మల్కాజిగిరి, సెప్టెంబర్ 9, (లోకల్ గైడ్):మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అనేక బస్తీలలో, కాలనీలలో పాడై పోయిన రోడ్లు, డ్రైనేజీ లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని మల్కాజిగిరి సీపీఐ నాయకులు కోరారు. మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి మోమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో రోడ్లు గుంతలు పడి అధ్వాన్నంగా మారాయని తెలిపారు అలాగే డ్రైనేజీ లు పొంగి పొర్లి ఇళ్ళ ముంగిటకు వరద డ్రైనేజీ నీళ్ళు వచ్చాయని చెప్పారు.వినాయక్ నగర్ డివిజన్లోని దీన్ దయాల్ నగర్, టెలి కాంకాలనీ, రేణుకానగర్, మధురానగర్, కాక తీయనగర్, నేరేడ్ మెట్, మౌలాలి, గౌతం నగర్ డివిజన్ లలోని ప్రధాన, అంతర్గత వీధుల్లో సైతం రోడ్లు డ్రైనేజీ మురికి కాలువలు మరమ్మతులు చేయాలని లేని యెడల ఆదిళనలు ఉధృతం చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్, మల్కాజి గిరి మండల కార్యదర్శి టి.యాదయ్యగౌడ్ సహాయ కార్యదర్శిలు కాసర్ల నాగరాజు, కె.అశోక్, నాయకులు బి.యాదగిరి, పి.సత్యనారాయణ, ఎం.లింగం, ఏ.బాబు, బి.నరేంద్ర చారి, డి.జంగయ్య, ఏ.సదానంద్, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు

# భవాని మాత ఆలయ అర్చకులు ఆకస్మిక మృతి



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలోని అంబా భవాని ఆలయ అర్చకులు నాగరాజు ఆదివారం రాత్రి మృతి చెందారు. అస్వస్థకు గురి కావడంతో ఆయనను కర్నూల్ అస్పత్రికి తరలించారు. అయితే రాత్రి పరిస్థితి విషమించి కన్ను మూశాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చాలా కాలంగా ఆయన అమ్మ వారి పూజలు చేస్తూ జీవనోపాధి పొందుతూ వచ్చారు. బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బాసు. శ్యామల, బీ ఆర్ ఎస్ నాయకులు రామునాయుడు, జయసింహారెడ్డి, బస్వారాజు, మాజీ ఎం పీ పీ విజయకుమార్, నాయకులు రామకృష్ణరెడ్డి, బజారి తదితరులు పరామర్శించారు.

# మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



మధిర: లోకల్ గైడ్:85 లక్షల నిధులతో పలు సీసీ రోడ్ల అభివృద్ధి పనులు12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణంగ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం విద్యా వాతావరణం బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇటీవల మంత్రుల చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. కుటుంబ సమేతంగా అందరూ ఇక్కడే నివసించాలని, ఇప్పటికే కరెంటు, తాగునీరు, డ్రైనేజీ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చామన్నారు. మిగతా మౌలిక వసతులను పది రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్కడ పనులు చేస్తున్న డ్రైనేజీ, రోడ్లు, బిల్డింగుకు కలర్స్ వంటి పనులు చేస్తున్న అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ పూడూరు కృష్ణ, నాయకులు కురుమన్న, వంట భాస్కర్, ప్రవీణ్ , పవన్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 11నుండి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## పల్లా నరసింహారెడ్డి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్).భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరిగిన నియోజకవర్గ సిపిఐ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో



లికించదగినదని అన్నారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడం విచారకరమని అన్నారు.ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేయడం జరిగిందన్నారు.అదేవిదంగా దొరలు,భూస్వాముల కు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడిదే భూమి అని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొరతగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఈ నెల 10 వ తేదీ న నల్లగొండ లో జరిగే సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశానికి ఉప్పునూతల వెంకటయ్య అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చి రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనోద్దీన్ ఎస్ కనకాచారి దేప సుదర్శన్ రెడ్డి జి వెంకటేశ్వర రెడ్డి కే జయరాములు,బి అచ్చయ్య, బి శైలేష్, ఎన్ రామస్వామి పల్లా రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్ డివిజన్‌లో ఆదిత్యనగర్ హైటెన్షన్ లైన్

## -సిసి రోడ్ పనుల ప్రారంభం..కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఆదిత్యనగర్ హైటెన్షన్ లైన్ సిసి రోడ్ పనులు ప్రారంభమైన సందర్భంగా ట్రాఫిక్ సిఐ జానయ్య, జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రజల అభ్యర్థన మేరకు అత్యవసర ప్రాంతాలలో ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడబోమని తెలిపారు. కాలనీలను సమస్యల రహితంగా అభివృద్ధి చేసి ఆదర్శవంత మైన డివిజన్‌గా తీర్చిదిద్దడ మే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్ ఆప్త బిజినెస్ ఫోరంలో

## -మిర్యాల రాఘవరావుకు ఘన సన్మానం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): డల్లాస్ అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో డల్లాస్‌లో జరిగిన బిజినెస్ ఫోరంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మిర్యాల రాఘవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో హైటెక్, స్టార్టప్, తయారీ రంగాలలో పెట్టుబడులు పెడితే లాభాలతో పాటు ఉద్యోగ సృష్టికి దోహదం అవుతుంది అని అన్నారు. హైదరాబాద్ లో ఆప్త కార్యాలయం ఏర్పాటు చేస్తే అమెరికా, భారత పారిశ్రామికవేత్తల మధ్య బలమైన అనుసంధానం ఏర్పడుతుందని సూచించారు. మరుసటి రోజు జరిగిన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో కూడా రాఘవరావు వ్యాపార



సంబంధిత సూచనలు పంచుకున్నారు. అమెరికాలో తెలుగు సమాజం వ్యాపార అవకాశాలను వినియోగించ డంతో పాటు భారతదేశంలో కూడా పెద్దగా పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణం లో విజయవంతంగా ముగిసింది

# పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

## -రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్. క్రీడల నిర్వహణకు కసరత్తు

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో కూడా క్రీడలు ఉపయోగపడతాయ ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే క్రమంలో పఠాన్ చేరు నియోజకవర్గంలో సంవత్సరం పొడవునా విభిన్న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం. పఠాన్ చేరు ను కేంద్రంగా చేసుకుని రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల నిర్వహణకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. జిల్లా స్థాయిలో పోటీ పడే క్రీడాకారులకు ట్రాక్‌సూట్లు అందజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా కాళోజీ 111వ జయంతి వేడుకలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజా కవి, స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ సాహిత్య మహనీయుడు కాళోజీ నారాయణరావు 111వ జయంతిని గీతం (డీమ్డ్ టు బి యూనివర్సిటీ), హైదరాబాద్‌లోని స్టూడెంట్ లైఫ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. (ప్రొఫెసర్ కాళోజీ నారాయణరావు 1914 సెప్టెంబర్ 9 నుండి 2002 నవంబర్ 13 వరకు) ప్రజా కవిగా, సమాజంలోని నిజాలను వెలుగులోకి తెచ్చిన రచయితగా, స్వాతంత్ర్య సమరయోధుడి గా చిరస్మరణీయుడు. ఆయన రచనలు మానవ విలువలను ప్రతిబింబించడ మే కాకుండా సామాజిక స్పృహను పెంపొందించాయి.



ఈ అపూర్వ కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 1992లో ఆయనను పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది. తెలంగాణ ప్రభుత్వం ఆయన జన్మ దినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించింది.ఈ సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కాళోజీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాళోజీ రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు ఆయన ఒక శాశ్వత చిహ్నమని అన్నారు.రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ప్రజా కవికి ఘనంగా నివాళులర్పించారు. ఈ స్మారక కార్యక్రమం తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో గీతం విశ్వవిద్యాలయ నిబద్ధతను ప్రతిబింబించడమే కాకుండా, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించేదిగా నిలిచింది.

# కాళోజి 111వ జయంతి సందర్భంగా

## -నివాళులర్పించిన..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా రవీందర్ యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వరాష్ట్ర ఉద్యమానికి కాళోజీ తన ఆలోచనలతో, రచనలతో ప్రేరణనిచ్చారు. తెలంగాణ భాష మన ఆత్మ, మన గౌరవం. ఈ భాషలోనే మన పోరాటం, మన చరిత్ర, మన ఆత్మగౌరవం ప్రతి బింబించాయి. కాళోజీ ఆలోచనలు, రచనలు తెలంగాణ ఉద్యమానికి వెలుగుదారి చూపాయి. ఆయనే మన భాషా, సాహిత్య, సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అని అన్నారు. అలాగే తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మన భాషను, మన సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు మరింత బలంగా అందించాలి అని పిలుపునిచ్చారు

# జర్నలిస్టుల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం..

## సుంకిరెడ్డి - హెల్త్ క్యాంప్



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** : కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 13 శనివారం రోజు మరియు 14 ఆదివారం రోజు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కల్వకుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టు మిత్రుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నారు ఆమనగల్,కడ్తల్, తలకొండపల్లి,మాడుగుల మండలాల మీడియా మిత్రులు ఈ సదవాఖాశన్ని వినియోగించుకోవాలని అయన కోరారుశనివారం, 13 సెప్టెంబర్ 2025 ఉదయం 8:00 నుంచిమధ్యాహ్నం 1:00 వరకు స్థలం:- ఆమనగల్ - ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం..లో అలాగే కల్వకుర్తి,వెల్దండ,చారకొండ,మండలాల మీడియా మిత్రులకుఆదివారం, 14 సెప్టెంబర్ 2025ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు స్థలం:- కల్వకుర్తి - ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం.ఆరోగ్య శిబిరంలో అందించే సేవలు: ఉచిత వైద్యుల కన్సల్టేషన్ డయాగ్నస్టిక్ పరీక్షలు ఆరోగ్యంపై అవగాహనమా ప్రధాన దృష్టి:- వ్యాధి నివారణ సంరక్షణ ముందస్తుగా వ్యాధులను గుర్తించడం ఆరోగ్యంపై అవగాహన కల్పించడం సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టు మిత్రులు,తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందనివారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న..సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు ఆయా మండలాల జర్నలిస్ట్ లు అందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరని అయన కోరారు

## కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ కార్యక్రమం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లి ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంప్ కార్యాలయం

ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో



ఖమ్మం: లోకల్ గైడ్ :ఆరెకోడు: "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం ఆరెకోడు గ్రామానికి చెందిన గౌడ్ లకు కాటమయ్య రక్షా కిట్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గౌడ నాయకులు మార్కం లింగయ్యగారు,నెహ్రూ గారు, (పొంగులేటి అనుచరుడు) రమేష్ గునిగంటి,సిలివేరు కృష్ణ గారు, తదితరులు పాల్గొన్నారు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."

## కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి



నిర్మల్ : లోకల్ గైడ్ :కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు అందజేసిందని గుర్తుచేశారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాలకు వారి గొప్పతనం చేరువవుతుందని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ సింగ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నిర్మల్ : లోకల్ గైడ్ :మన నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే స్టాళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పలు పథకాల కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీకి సంబంధించి, ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. అదేవిధంగా స్టాల్స్, సీటింగ్, స్టేజ్, పార్కింగ్ వంటి అంశాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు రాజు, సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).కాళోజి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఘనంగా నివాళులు అర్పించారు.కాళోజి కర్ణాటక రాష్ట్రంలో రట్టు హలీ గ్రామంలో 1914 సెప్టెంబర్ 9న శ్రీ కాళోజి రంగారావు రమాబాయి దంపతులకు ఆయన జన్మించారు. హనుమకొండ జిల్లాలోని మణికొండలో స్థిరపడ్డారు. కాళోజీ అసలు పేరు నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాస రామ్ రాజ్య కాళోజి. వరంగల్లు హైదరాబాదులో చదువు పూర్తి చేసి న్యాయస్థానంలో పట్టా పొందారు. కాలోజీ బహు భాషావేత్త తెలుగు ఉర్దూ మరాఠీ కన్నడ ఆంగ్ల భాషల్లో ఆయనను ప్రావీణ్యం ఉంది విద్యార్థి దశలో నే నిజాం ఆజ్ఞలను లగ్గించి వరంగల్లో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు .అని. తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణారావు కాలోజీని తలుచుకొని వారికి నివాళులు అర్పించారు. నైజాం నిరంకుశ వాదానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేపట్టిన కాలోజీ నారాయణరావు కి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా వారిని తలుచుకుంటూ మంగళవారంవారి చిత్రపటానికి పూలమాల అలంకరించి ఇదే రోజు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య ఆధ్వర్యంలో మొదటి సమావేశం కాలోజీ గారి జన్మదిన కావటం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు. మరో ఉపాధ్యక్షులు గూడ రాజేశ్వరరావు. గూడ జయరాం, నర్వా రాఘవేంద్ర. తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొని కాలోజీ నారాయణరావు కి ఘన నివాళులు అర్పించారు.

## ఆడపిల్లను సంరక్షించండి- ఆడపిల్లను చదివించండి

భ్రూణ హత్యలను నివారించాలి

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా మహిళా సాధికారత లో భాగంగా ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి టీచర్లకు లింగ వివక్ష, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం, హెచ్ఐవి/ ఎయిడ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ పి పి టి ద్వారా మండలాలు వారిగా ఆడ మగ శిశు జననాలను తెలియజేశారు. కొన్ని మండలాల్లో ఆడ శిశువుల నిష్పత్తి తగ్గిందని, ప్రస్తుతం 1000 మగ పిల్లలకు 892 ఆడ శిశువులు జన్మిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర సరాసరి 939 గా ఉందని తెలియజేశారు. కావున క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆడ శిశు భ్రూణ హత్యలను నివారించి , లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం అమలుకు సహకరించాలని తెలియజేశారు. ఎవరైనా గర్భవతులకు స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ చేసినచో ఈ 8500879884 నెంబర్ కు ఫోన్ ద్వారా కానీ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకుమార్ హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆరోగ్య ఉపకేంద్రం) లో హెచ్ఐవి పరీక్ష కిట్లు అందుబాటులో ఉన్నాయి, కావున అవసరమైన వారికి హెచ్ఐవి పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయినవారికి ఆంటీ రిట్రో వైరల్ చికిత్స ఇప్పించడం వలన హెచ్ఐవి వ్యాధిని అరికట్టవచ్చు అన్నారు . కార్యక్రమం చివరిలో అందరికీ ఆడపిల్ల సంరక్షణలో తమ వంతు బాధ్యత వహిస్తామని, ఆడ శిశువుల నిష్పత్తి పెరగడంలో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, సోషల్ ఆక్టివిస్ట్ హైందవ రెడ్డి,సి డి పి ఓ లు, అంగన్వాడి సూపర్వైజర్లు, దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, రవీందర్ రెడ్డి, వివిధ ప్రాంతాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## ముగిసిన వందరోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది.. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని పలు ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలలో శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ సహాయ కమిషనర్ రవీందర్ రెడ్డి రాంనగర్ మున్సిపల్ పార్కులో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక సందర్భంగా నల్గొండ పట్టణంలో శానిటేషన్పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చిన్న కాలువలో పెద్ద కాలువలలో మిషన్లో కార్మికులతో కలిసి పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో చెట్లను నాటి వాటి సంరక్షణ కార్యక్రమాలు చేయడంతో పాటు ఇంటింటికి చెట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనధికార భవనాలను గుర్తించి వాటికి అసైన్మెంట్లు చేసి భువన యాప్ లో వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. అక్రమంగా ఉన్న ట్రేడ్ లైసెన్స్,నల్లాలను గుర్తించి వాటిని రెగ్యులర్ చేయడం జరిగిందని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలను ఈ ప్రణాళికనే కాకుండా నిరంతరంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్ నంద్యాల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కడియాల కుంట తండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

జిఎంఆర్ రాయికల్ టోల్ ప్లాజా మేనేజర్ కు వినతి పత్రం

వినతి పత్రం అందజేసిన గ్రామ పెద్దలు






GRAMPANCHA[illegible]ALAKUNTA THANDA
FAROOQNAGAR MAND[illegible] RANGAREDDY DIST., TELANGANA - 509202.

Date: 08.09.2025

To
The Project Manager
Raikal Toll Plaza

Subject: Request for Safety and Security Facilities for Kadialakunta Thanda which is nearest village to Raikal Toll Plaza

Respected Sir,

I, the Panchayat Secretary, Eldersand the residents of Kadialakunta Thanda, Gram Panchayat, most humbly request your kind attention to the following.

Our Gram Panchayat has a population of nearly 3000 people. Every day, around 300–400 people travel through our GP limits to reach their companies and workplaces which is connected with NHAI Highway as being maintained by your respected organization. Many of the residents during their night shifts fells unsecured due to absence of basic infrastructure facilities from the Government of State or India. For their much safety and towards development & welfare of our villagers, we residents kindly request you to provide the following facilities in our area under your CSR initiative which is been done at most of the villages connected to highway, the requested facilities are as:

1. High voltage streetlights for proper illumination at night.
2. 12 CC cameras for monitoring and ensuring security.
3. Computer with printer facility for Gram Panchayat administration, as at present we are depending on others for the work.

Further, we also want to bring to your kind notice that at present, due to ongoing road construction process is going on in Kasiredyguda village, a large number of vehicles are passing through our Gram Panchayat limits only. Because of this, in the village theft have increased and facing other security issues. If the above facilities are arranged by your organization, it will greatly help our village in preventing such incidents and in ensuring the safety of both travellers and villagers.

We sincerely request you to kindly consider our humble appeal and take necessary action at the earliest. We shall remain ever grateful for your support and cooperation.

Thanking you,

Yours Respectfully
Panchayat Secretary
G. P. Kadialakunta Thanda
Mdl: Farooqnagar, Dist R R
Panchayat Secretary,
Elders of Gram Panchayat,

( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామపంచాయతీ కీ అభివృద్ధిలో సహకరించాలని జిఎంఆర్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించడం జరిగింది. గ్రామపంచాయతీలో అత్యవసర మైన కంప్యూటర్ మరియు ప్రింటర్ ను ఏర్పాటు చేయాలని చిన్న అవసరాలు ఉన్న షాద్ నగర్ వెళ్లడం జరుగుతుందని కావున ఒక కంప్యూటర్ మరియు ప్రింటర్ ఏర్పాటు చెయ్యాలని దీంతో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా హైమోస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మరియు గ్రామపంచాయతీ ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిఎంఆర్ రాయికల్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, తావ్సింగ్, శంకర్, రెడ్యా, సేవ్య,రవి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని నియంత్రించాలి - మెడికల్ మాఫియాను అరికట్టాలి...

న్యూ డెమోక్రసీ,




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడితోపాటు ప్రైవేట్ మెడికల్ దందా విచ్చలవిడిగా పెరిగిపోయిందని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు.నలగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం శ్రామిక భవనంలో ప్రజా సంఘాల సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురై, ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తే రకరకాల టెస్టుల పేరుతో యదేచ్ఛగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి విచ్చలవిడి దోపిడికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు.జిల్లాలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయిందని, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లలో ఏ పరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని, కానీ జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్‌లలో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవని, పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారని, ప్రైవేట్ వైద్య రంగంలో మెడికల్ మాఫియా ఆగడాలు శృతి మించుతున్నాయని, అడిగే వారు లేరని రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయని, స్కీంలు, వన్ ప్లస్ వన్ ఆఫర్లతో కొందరు వైద్యులను ప్రలోభాలకు గురి చేస్తూ ఫార్మా కంపెనీలు, వాటి ఏజెన్సీలు తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నాయని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులు తమ ఇష్టానుసారంగా మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్ నియంత్రణ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్స్, మెడికల్ షాపులపై వెంటనే చర్యలు చేపట్టాలని రెగ్యులర్గా అధికారులు పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు దాసరి నరసింహ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బండారు వెంకన్న, అంబటి నరసయ్య, కల్లూరు అయోధ్య, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పోలే పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలి

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ : లోకల్ గైడ్ :ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుందని చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు

## బీఆర్ఎస్ కార్యకర్త ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ చౌదరి గూడ)జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సలీం అనారోగ్యంతో షాద్ నగర్ పట్టణంలోని ఎబివి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ఆసుపత్రికి వెళ్ళి సలీం ని పరామర్శించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్న తనకి తెలియజేయాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, జహంగీర్, వెంకట్రాములు, నర్సింలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి

హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్, హనుమకొండ: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐదు, ఆరు, ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు. ఈ నెలలో నిర్వహించనున్న మిడ్జెన్ టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. డార్మెట్రీ ని కూడా పరిశీలించారు. వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.



హాస్టల్లో సదుపా యాలు బాగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, హనుమకొండ ఎంఈవో నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

# కీ. శే. చర్ల కోల శ్వేతా రెడ్డి కి నివాళులర్పించిన మాజీ చైర్ పర్సన్ లక్ష్మీ రవీందర్



జడ్చర్ల సెప్టెంబర్ 9 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహబూబ్ నగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి కీ. శే. చర్ల కోల శ్వేతా రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం ఆవంచలోని వారి సమాధి దగ్గర జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ వెళ్లి శ్వేతా రెడ్డి సమాధికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉమా శంకర్ గౌడ్. కావలి శ్రీశైలం. వంగూరు హరిత నరసింహులు. గుండు శ్రీశైలం. సురేష్ ముదిరాజ్. నవీన్ చంద్రారెడ్డి. దండు వినయ్. రాఘవేందర్. మరియు శ్రీను తదితర బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కీ. శే. చర్ల కోల శ్వేతా రెడ్డికి నివాళులర్పించిన పీ ఏ సిఎస్ చైర్మన్ పడాల మల్లేష్



జడ్చర్ల సెప్టెంబర్ 9(లోకల్ గైడ్):జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి చర్లకోల శ్వేతా రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామమైన ఆవంచలోని వారి సమాధి దగ్గరకు వెళ్లి పీ ఏ సి ఎస్ చైర్మన్ పడాల మల్లేష్ శ్వేతా రెడ్డి సమాధికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి టీ ఎన్ నరసింహ. చెన్నకేశవులు. మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మండలికానికి కాళోజి చేయూత



బాన్సువాడ ,లోకల్ గైడ్ : తెలంగాణ యాస, మాండలికానికి కాళోజీ పెద్దపీట వేసి చేయూతను అందించారని బాన్సువాడ ఎస్?ఆర్?ఎన్?కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్? గంగాధర్? పేర్కొన్నారు. కళాశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తెలుగు విభాగం, ఐక్యూఏసీ, ఎన్?సీసీ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా తెలంగాణ యాసకు, మాండలికాలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడినందుకు జైలు శిక్ష అనుభవించడమే కాక, వరంగల్ నగర బహిష్కరణను కూడా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి గోపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వినయ్ కుమార్, ఎన్?సీసీ అధికారి కృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాస్, రాజేష్, అనిత, అధ్యాపకులు శంకర్?రావు, బట్టు విఠల్, శేఖర్, సుధాకర్ రెడ్డి, వినోషన్, మనోహర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి నిర్వహించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో మెరిట్ ప్రకారం ఎంచుకున్న గ్రామాలకు నియమించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గద్వాల నియోజకవర్గానికి 22 మంది, ఆలంపూర్ నియోజకవర్గానికి 57 మంది గ్రామపాలన అధికారులను మొత్తం 79 మందిని నియమించినట్లు తెలిపారు.నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు వెంటనే తమకు కేటాయించిన స్థలంలో జాయిన్ కావాలని ఆదేశించారు. గ్రామ పాలన అధికారి విధులతో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ విధులను నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. భూపాల్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా భూక్య భీముడు

### ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ను సన్మానించిన స్పోర్ట్స్ టీం



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):సింగరేణి కొత్తగూడెం ఏరియా నందు 2025-26 గాను స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ గా భూక్య భీముడును ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆశీస్సులతో నియమించరు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉందని సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలని, అందరితో సమన్వయం పాటిస్తూ సింగరేణి సంస్థకు పథకాలు సాధించి పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భూక్య భీముడు మాట్లాడుతూ నాకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కు ధన్యవాదాలు తెలిపారు. వారిని శాలువా పూల బొకే తో సన్మానించరు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ కమిటీ మెంబర్ పోచం శ్రీనివాస్, నాయకులు కట్ట నరసింహారావు, లెనిన్ బాబు, సదానందం, రంగినేని వెంకటేశ్వ రరావు, దశరథ్, రవికుమార్, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# D T O ఆఫీస్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలి - బిఎస్పీ డిమాండ్




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :మంగళవారం బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా డిటివో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు, బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, మాజీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రవాణా కార్యాలయం పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. డ్రైవింగ్ శిక్షణ లేకుండానే భారీ వాహనాల శిక్షణ పత్రాల్ని జారీ చేస్తున్నారని అన్నారు. కల్వకుర్తి కార్యాలయంలో పనిచేయాల్సిన సిబ్బందిని ఎలాంటి ఉత్తర్వులు లేకుండా నాగర్ కర్నూల్ కార్యాలయంలో చాలా రోజులు పనిచేయించారని తెలిపారు. ప్రస్తుత జిల్లా అధికారి చిన్న బాలు దాదాపు కొన్ని వేల డ్రైవింగ్ లైసెన్సులు, డ్రైవింగ్ టెస్ట్ లేకుండానే జారీ చేశారనీ పేర్కొన్నారు. కొన్ని వందల పాత ట్రాక్టర్ ట్రాలీలకు (రిజిస్ట్రేషన్ అయిన వాటికి) మళ్ళీ రిజిస్ట్రేషన్ చేశారనీ విమర్శించారు. జిల్లా కార్యాలయంలో ఇద్దరు %ూవీఎ×% లు ఉండగా వారికి ఆఫీస్ లో పని కేటాయించకపోవడంతో వారు కార్యాలయానికి సరిగా హాజరు కావటం లేదనీ మండిపడ్డారు. వీరికి నెలనెల జీతాలు ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా కార్యాలయానికి ఉండాల్సిన అద్దె వాహనం లేకుండానే స్వంత వాహనాలు వాడుతూ అద్దె బిల్లులు తీస్కుంటూ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేస్తున్నారనీ, ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధలను తుంగలో తొక్కడమే అనీ అన్నారు. వివిధ ప్రాంతాలలో ఉన్న కంపెనీల యొక్క వందల వాహనాలు కార్యాలయానికి రాకుండానే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనీ ఇది ఎలా సాధ్యం అనీ నిలదీశారు. పార్లమెంట్ ఎలక్షన్లో వాహనాలను ఏర్పాటు చేసి, వారికి చెల్లించిన బిల్లులలో కూడా అక్రమాలకు పాల్పడ్డారనీ మండిపడ్డారు. జాతీయ పండుగ అయిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా గైర్హాజర్ అవ్వడం ఏంటని అన్నారు. కార్యాలయ అక్రమాలు ఎక్కడ బయట పడతాయో అని దరఖాస్తుదారుల వెంబడి వచ్చే స్నేహితులను, బంధువులను కూడా కార్యాలయ ఆవరణంలోకి ఎందుకు అనుమతించడం లేదనీ, డిటివో కార్యాలయం ఏమైనా నిషేధిత కార్యాలయమా అనీ అడిగారు. ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత, జవాబుదారీ తనానికి నిదర్శనం సమాచార హక్కు చట్టం. ఈ చట్ట ప్రకారం కార్యాలయంలోని ప్రతి విషయం అడిగిన పౌరులకు చెప్పాలి/ఇవ్వాలి. మరి ఈ కార్యాలయంలో మాత్రం అధికారులు ప్రతి విషయాన్ని తప్పుదోవ పట్టించే విధంగా చెప్తారు. కనీసం సహా చట్టం బోర్డ్ లేదని కూడా విమర్శించారు. జిల్లా అధికారి విధులపై గతంలో పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా, జిల్లా అధికారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదని వివరించారు. డిటివో కార్యాలయం పూర్తిగా అవినీతి మయం అయిందని, జిల్లాల్లో ఇంత జరుగుతున్న చర్యలు తీసుకునే వారే లేరా అనీ ఆవేదన వ్యక్తం చేశారు.

**డిమాండ్లు**

1.అక్రమార్జన, విధులపై నిర్లక్ష్యంగా ఉండి జాతీయ పతాకాన్ని గౌరవించని, దేశభక్తి లేని జిల్లా అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. 2.ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలనీ కోరారు. 3.కార్యాలయానికి వచ్చే ప్రజలను కార్యాలయ ఆవరణంలోకి అనుమతించి, వారికి కూర్చోవటానికి వసతి, త్రాగటానికి మంచి నీళ్ళ సదుపాయం కల్పించాలని అన్నారు. బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాల్లోనీ ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. తదనంతరం రవాణా శాఖ కార్యాలయం %ూూ% కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పట్టణ అధ్యక్షులు మధు, నాయకులు మోఘులాల్, నాగరాజు, బాలరాజు, శేషు, జనార్ధన్, అఖిల్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

## అయిజ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



గద్వాల /అయిజ, లోకల్ గైడ్ :పాఠశాల సమయం ముగియకముందే విద్యార్థులను ఇంటికి పంపిన కారణంగా అయిజ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శేషపాణి శర్మను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మంగళవారం అయిజ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర పాఠశాల)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా పాఠశాల సమయంలో విద్యార్థులందరూ గైర్హాజరుగా ఉన్నారు. దీనిపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఇది ప్రభుత్వ సెలవు కాదు. అధికారికంగా ఎటువంటి సెలవు లేదు. అనుమతి లేకుండా విద్యార్థులను ఇంటికి ఎందుకు పంపించారు?" అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. దీనికి ఉపాధ్యాయులు, "ఈ రోజు మాల పున్నమి కావడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లారు" అని సమాధానం ఇచ్చారు. దీనిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ప్రకటించని సెలవును మీరు ఎలా ఇస్తారు? పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి బోధన పొందాలి. మీరు ప్రోత్సహించకపోతే విద్యార్థులు చదువు ఎక్కడ నేర్చుకుంటారు?" అని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శేషపాణి శర్మను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ 100 శాతం హాజరుగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, ఆ దిశగా కృషి చేసి వంద శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాములు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి కలెక్టరేట్ లో కాళోజి జయంతి వేడుక



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాహిత్య వర్గ ప్రతినిధులు మాట్లాడుతూ "కాళోజి తన కవిత్వంతో ప్రజల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలకు స్వరమిచ్చారని కొనియాడారు . ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. తరువాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "కాళోజి నారాయణరావు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అగ్రగణ్యులు. ఆయన రచనల్లో సమాజంలోని సమస్యలు ప్రతిఫలించాయి. ప్రజల కోసం, తెలుగు సాహిత్యం కోసం చేసిన కృషి చిరస్మరణీయం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ జయరాజ్ , అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, సాహితీ మిత్రులు, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య,నాగభూషణం, గంగారాం, నాగరాజు, నరేష్, పవన్ అశ్వక్, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమ్యూనిజానికి అంత లేదు.. కమ్యూనిస్టులకు మరణం లేదు : కూనంనేని

- దేశం ప్రమాదపుటంచును ఉంది - బాగం
- సురవరం స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ
- నివాళ్లర్పించిన పలువురు




కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ):కమ్యూనిజానికి అంతం లేదు, కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారంకొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలువేసి నివాళ్లర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలోసంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితంతెరిచిన పుస్తకం అన్నారు.విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూని విద్యారంగసమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి




యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘంనేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్నఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసేవారని చెప్పారు.పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని చెప్పారు. 83 ఏళ్లపాటు జీవించిన ఆయన64 సం.లుగా ప్రజాజీవితాన్ని గడిపారని చెప్పారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకురెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులుసైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తునప్రచారాన్ని, ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయినతర్వాత కూడా ఉధ్యమస్ఫూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయినకమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలమధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపుకమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటుమనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మికకర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు.పదునైన ఉధ్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని,ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూదేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజేపి ప్రజలపై అప్రకటితయుద్ధాన్ని సాగిస్తోందని చెప్పారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్బంధాల పాలుచేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇలాంచి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్కకమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులనుకోరుకుంటుందని చెప్పారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరుఅంటున్నార, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారాప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్ఫూర్తిని నింపి నిలదీసే వందలాదిగొందుకలవుతారని అన్నారు. 18 సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మందివిద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు చూపున్న నేత సురవరం అని,యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరంఅన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగాపనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రధానభూమిక పోషించారని,మహ్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసినకృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిటఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకురాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా,చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు.సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నంటేపేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమనిచెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లానాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూకమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతరాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారిపోరాటాలు, స్ఫూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలోకమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు.అనంతరం పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలోఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఏ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారాపడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యలపరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకుసాగాలన్నారు. వైరా ఎంఎల్ఏ రాష్రస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసంబ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నామని, వారికి సమస్యల పరిష్కారం తప్పపదవులతో పనిలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరివెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంథాలయచైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాథం,టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్లచంద్రశేఖర్,ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయం

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేసీఆర్ కు షాక్ ఇచ్చిన కవిత



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని కవిత విజ్ఞప్తి, తెలంగాణ జాగృతి కార్యాలయంలో కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం, లో మాట్లాడుతూసామాజిక తెలంగాణ సాధనే తమ ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈ ప్రక్రియలో కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం గొంగళి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తాము కూడా సామాజిక తెలంగాణ కోసం ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ వింగ్, రైట్ వింగ్ నాయకులు, మేధావులను కలుస్తామన్నారు. సమాజంలో అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకొని తెలంగాణ సమాజాన్ని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. మూడో సారి గెలిస్తే కేసీఆర్ సామాజిక తెలంగాణ చేసే వారని కవిత అన్నారు. వారి అజెండాను జాగృతి ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. కేసీఆర్ కు షాక్ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కేసీఆర్ కు కవిత షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ మద్దతివ్వని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి కవిత మద్దతు పలికారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పార్టీలకు అతీతంగా తెలంగాణ బిడ్డగా భావించాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ఎంతో అవగాహన ఉన్నఆయన ఉపరాష్ట్రపతి గా ఎన్నికైతే...ఆ పదవికే వన్నె తెస్తారన్నారు. ఎన్నికల కమిషనర్ గా టీఎన్ శేషన్ గతంలో ఆ పదవికి ఎలా వన్నె తెచ్చారో...జస్టిస్ సుదర్శన్ రెడ్డి కూడా ఆ విధంగా పదవికి వన్నె తెస్తారని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.రేవంత్ అవినీతి ని ప్రశ్నిస్తాంమొన్నటి వరకు కాళేశ్వరం కూలిందన్న రేవంత్ రెడ్డి...అదే ప్రాజెక్ట్ లోని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్లు ఎలా తెస్తున్నారని కవిత ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ లో రేవంత్ రెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్లు తెస్తే 1500 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయని గుర్తు చేశారు. కానీ మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తామంటూ రూ. 7500 కోట్లు ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. మేఘా కృష్ణారెడ్డి మరిన్ని మేడలు కట్టేందుకు రేవంత్ సహకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల సొమ్ము రేవంత్ ఇంటి సొమ్ము కాదన్నారు. ప్రాజెక్ట్ విలువ రూ. 7500 కోట్లకు ఎందుకు చేరిందో చెప్పే వరకు ప్రశ్నిస్తామన్నారు. ప్రజల్లో స్ఫూర్తి నింపిన కాళోజీ, చాకలి ఐలమ్మ కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కవిత నివాళులు అర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగాను ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలను కదలించిన కవి కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా తెలంగాణది అని ఆయన మనలో స్ఫూర్తి నింపారని అన్నారు. కవి కి మరణం ఉండదని...కాళోజీ అనుసరించిన విలువలు, కవిత్వం ఇప్పటికీ ఆయనను గుర్తు చేసుకునేలా చేస్తున్నాయన్నారు. ఒక మహిళ అనుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. అలాంటి వీరత్వం తెలంగాణ రక్తంలోనే ఉందని...చాకలి ఐలమ్మ స్ఫూర్తి తో ముందుకు కదలాలని సూచించారు. సమావేశంలో ప్రముఖ కవులు, రచయితలు ఉషారాణి, డాక్టర్ కాంచనపల్లి, డాక్టర్ చమన్ సింగ్, లక్ష్మీ నారాయణ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలను

### -ఘనంగా నిర్వహించాలి పాలమాకుల జంగయ్య



శేరలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరలింగంపల్లి నియోజకవర్గంలోని కౌన్సిల్ సమావేశం ఇజ్జత్‌నగర్ సిపిఐ కార్యాలయంలో కె.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలను జయప్రదం గా నిర్వహించాలనే సంకల్పంతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శేరలింగంపల్లి లోని వివిధ బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పాలకులు, రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. రాబోయే రోజులలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, పేదలకు పంపిణీ చేసే భూ పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కె.రామస్వామి, టి.రామకృష్ణ, సభ్యుడు ప్రభులింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కే.చందు యాదవ్, టి.వరలక్ష్మి, తుపాకుల రాములు, సురేష్, ఎస్. కొండలయ్య, బి.నారాయణ, ఎం.వెంకటేష్, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ

### - జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



గద్వాల, లోకల్ గైడ్ :తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు, తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయం అని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. కాళోజీ 111వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువ లేనివన్నారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన ఆదర్శనీకుడు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు, తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మాహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్.ఐ. వెంకటేష్, ఐటీ సెల్ ఎస్.ఐ. సుకూర్, డి సి ఆర్ బి ఎస్.ఐ. బి. స్వాతి, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టుక నీది చావు నీది , బ్రత కంతా దేశానికి అని చాటి చెప్పడమే కాకుండా తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన "ప్రజా కవి" కాళోజీ నారాయణరావు.

### ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి నల్లగొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). "పుట్టుక నీది చావు నీది, బ్రతకంతా దేశానిది "అని చాటి చెప్పడమే కాకుండా, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన "ప్రజాకవి" కాలోజీ నారాయణరావు మహనీయుడని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి అన్నారు.కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాలోజి నారాయణరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను, దమన నీతిని ఎండగట్టారని, నిజాం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు .అలాంటి మహానుభావుడి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమని అన్నారు ..లఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు

### - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో రైతులకు సరఫరా అవుతున్న యూరియా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన యూరియా సరఫరా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రైతులకు యూరియా కోసం ఇస్తున్న టోకెన్స్ విధానాన్ని పరిశీలించారు. రైతులకు సరఫరా చేస్తున్న యూరియా సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖ అదికారులు ఎస్పీ కి వివరించారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా చూడాలని అక్కడి అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ.. వారు ఎలాంటి పంటల వేశారు, వారికి ఇప్పటిదాకా ఎంత యూరియా అందింది ఇంకా ఎంత అవసరం అవుతుందనే విషయాలను రైతులను అడిగి తెలుసుకన్నారు. తదుపరి జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై .మొగిలయ్య , గద్వాల సిఐ శ్రీను, గద్వాల టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల పట్ల వివక్షతను ఖండిస్తూ

## కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం, రాస్తారోకో



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, హుస్నాబాద్ :సెప్టెంబర్ 9, (లోకల్ గైడ్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల చూపుతున్న వివక్షతను నిరసిస్తూ మంగళవారం సైదాపూర్ మండల కేంద్రం లోని కొత్త బస్టాండ్ ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఏఎంసీ చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల పూర్తిగా వివక్ష పూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. దేశానికి అన్నం పెడుతున్న తెలంగాణ రైతాంగంపై కక్ష సాధింపు మానుకోవాలని అన్నారు. తెలంగాణ రైతాంగానికి ఉద్దేశపూర్వ కంగా యూరియా సరఫరా చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల పట్ల ఇది సరైంది కాదన్నారు. ఎరువుల తయారీ సరఫరా, ఎరువులకు సంబంధించిన పూర్తి బాధ్యత అనేది కేంద్ర ప్రభుత్వానిదే అని, దీన్ని రాష్ట్ర రైతాంగం గమనించా లని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా కూడా, కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల ఇలా చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతాంగానికి రూ 22 వేల కోట్ల రుణమాఫీ చేసి, రైతు భరోసా పేరు మీద ఎకరానికి రూ 6,000లు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు ఇచ్చిందని, సన్న వడ్లకు రూ 500 బోనస్ ఇచ్చిందని తెలిపారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో, తెలంగాణలో వ్యవసాయం ఓ పండగలా మారడంతో కేంద్ర ప్రభుత్వం దీనిని జీర్ణించుకోలేక, రైతులలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత రావాలనే దురాలోచనతో బీఆర్ఎస్ పార్టీతో క్షేత్రస్థాయిలో కుమ్మక్కై తెలంగాణ రైతాంగానికి లేని అపోహలు సృష్టించి రాష్ట్ర రైతాంగాన్ని భయాందోళన లకు గురిచేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా సిగ్గుచేటని, సొంత రాష్ట్రం గుజరాత్ కు లాభాలు తెచ్చి పెట్టేందుకు తెలంగాణ రైతులను కేంద్రం బలి చేస్తోందని, వీలైనంత త్వరగా రాష్ట్రానికి యూరియా సరఫరా చేయాలని, లేకపోతే రైతుల చేతుల్లో కేంద్ర ప్రభుత్వం చావు దెబ్బలు తినడం ఖాయమన్నారు.. తక్షణమే తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఎరువులు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని, రైతులెవరు అధైర్య పడవద్దని, రైతంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని యూరియా పై నిత్యం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ వైస్ చైర్మన్ న్యాదండ్ల రాజుకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్టీ సెల్ సైదాపూర్ మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, వివిధ విభాగాల మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సైదాపూర్ మండల అధ్యక్షులు వేముల సాయికుమార్, యూత్ కాంగ్రెస్ సైదాపూర్ మండల సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ మేదరి శ్రీరాఘన్,ప్రజా ప్రతినిధులు,రైతు సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యుఐ, సోషల్ మీడియా వారియ ర్స్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్కన్నపేట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా

### -బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , హుస్నాబాద్:సెప్టెంబర్ 9, ( లోకల్ గైడ్): కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బిజెపి ఆధ్వర్యంలో అక్కన పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి డిమాండ్ మాట్లాడుతూ...రైతులకు సన్న వడ్లు బోనస్, ఫసల్ బీమా అమలు చేయాలన్నారు. అలాగే ఎలక్షన్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఇవ్వాలని,కౌలు రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయాలని కోరారు. రైతులకి యూరియా కొరత లేకుండా సకాలంలో యూరీయా అందించే విధంగా చూడాలన్నారు. స్థానిక మంత్రికి రైతుల గోస కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. రైతులను పట్టించుకోని ప్రభుత్వం గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు రోడ్డు మీదకే వస్తుంటే ఇక్కడ యూరియా కొరత లేదని కాంగ్రెస్ నాయకులు చెప్తారు. కేంద్రం ఇస్తలేదని బద్నాం చేస్తారు. కేంద్రం ఇచ్చే పథకాలేమో మేమే ఇస్తున్నాం అని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హమీలన్ని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కరుణాకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మడక రవికుమార్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్, గుగులోతు తిరుపతినాయక్, మాజీ సర్పంచ్ లు బానోత్ రవీందర్, మాలోత్ రాజ్ కుమార్,



ఎల్లయ్య, బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, కుంట స్వప్నారెడ్డి, లక్పత్ నాయక్, చందుపట్ల నాగరాజు, జగదీశ్వరచారి, సలేంద్ర తిరుపతి, రైనా నాయక్, కళ్యాణ్, విష్ణు, సంతోష్, చౌహాన్,శ్రీధర్ రెడ్డి, స్వామి, పరశురాములు, భాస్కర్, సమ్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్, ప్రభాకర్, రజినీకాంత్, మధు, ప్రవీణ్, రాజు, రాజ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## మస్జిద్ బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

### -ఘనంగా వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సురభి కాలనీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మస్జిద్ బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి, మారబోయిన రవి యాదవ్ వెంకటరెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, నిండునూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని భగవంతుణ్ణి మనసారా కోరుకుంటున్నాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి యాదవ్ తో పాటు వెంకట్ రెడ్డి, కె ఎన్ రాములు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేద్దాం



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం టి యు డబ్ల్యూ జే ఐజేయు సంఘం ఆధ్వర్యంలో ఏశోద హాస్పిటల్ సహకారం తో ఉదయం 10 గంటల జిల్లా పరిధిలోని అన్ని తాలూకా మండలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబల సభ్యుల ఆరోగ్య రక్షణ కోసం జర్నలిస్టు సంఘం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు అని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరు కృష్ణయ్య అన్నారు.ఈ శిబిరంలో బిపి, సుగర్, గుండె నరాల కు సంబందించిన మరియు ఆర్థో తదితర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా కేవలం జర్నలిస్టు కుటుంబల సభ్యుల కు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ,చారకొండ, కోరుకొండ,వంగరు మండలాల నాగర్ కర్నూల్ కు చెందిన తిమ్మాజిపేట్ తాడూర్ తెల్కపల్లి బిజినాపల్లి అలాగే అచ్చంపేట కు సంబందించిన అన్ని మండలాల కొల్లాపూర్ కు సంబందించిన అన్ని మండలాల జర్నలిస్టు సోదరులు మీ తోపాటు మీ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుంది త్వరగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జర్నలిస్టు సోదరులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.మన జర్నలిస్ట్ జీవితాలలో ప్రతి రోజు మనకు ఎదురయ్యే సమస్యల వల్ల మనం మనకు తెలియకుండానే రకరకాల ఒత్తిడిలకు గురఔతున్నామని అందుకే మనం ఇలాంటి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని అయన అభిప్రాయపడ్డారు

## సిరిసిల్లకు చెందిన ప్రభుత్వ టీచర్ మరింగంటి ఉదయశ్రీ.. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఉదయశ్రీ ప్రస్తుతం



ఎల్లారెడ్డిపేట మండలం లోకల్ గైడ్ :వెంకటాపూర్ లో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయశ్రీ గత 27 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా సేవలు అందిస్తున్నారు. ఉత్తమ బోధన అందిస్తూ, చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా పాఠశాల విద్యా శాఖ అధికారులు.. ఉదయశ్రీని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం, మెమెంటోతో సత్కరించారు. ఎల్లారెడ్డిపేట మండల వనరుల కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల విద్యాధికారి కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు, స్కూలు కాంప్లెక్స్ హెచ్ ఎంలు, టీచర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మరికొందరు ఉత్తమ టీచర్లు ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి, డీఈవో రమేష్ కుమార్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయులు తమ విధులపట్ల అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. తాడూర్ మండలంలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డిఇఓ ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం వంట సామగ్రి, వంట గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని వ్యక్తిగ త పరిశుభ్రత పాటించి బాగా చదువుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## చర్ల కోల శ్వేతా రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు.



జడ్చర్ల సెప్టెంబర్ 9 (లోకల్ గైడ్)జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి కీ. శే. చర్ల కోల శ్వేతా రెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మాజీ మంత్రి



తన్నీరు హరీష్ రావు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్. నిరంజన్ రెడ్డి. ఎమ్మెల్యే విజయుడు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి. ఆల వెంకటేశ్వర్ రెడ్డి. నరేందర్ రెడ్డి. మర్రి జనార్దన్ రెడ్డి. మరియు రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాక్షిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఎలక్షన్ గోడౌన్ ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్షన్ గోడౌన్ లో ఈవీఎంలను భద్రపరిచిన గదులను తెరిచి ఇవియం బాక్స్ లను పరిశీలించి మళ్లీ గదులను సీల్ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాక్షి తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లో రక్షణ చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని, అన్ని రక్షణ చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డిఓ వీణ, తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటీ అనిల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాకంటి ప్రభాకర్ బిఆర్ఎస్, సంతోష్ రెడ్డి బిజెపి, కసిం అలీ టిడిపి, హరిలాల్ బిఎస్పి, శ్రీకాంత్ కాంగ్రెస్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది... పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య



పెద్దపల్లి, సెప్టెంబర్ 09:- (లోకల్ గైడ్) ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా



పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ డివిజన్ ఎఫ్ సిఐ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

-కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ (ప్రతినిధి): మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సిఐ కాలనీ వాసులు తమ కాలనీలో తలెత్తిన పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడుతూ..ఎఫ్ సిఐ కాలనీలో ఉన్న డ్రైనేజీ, మంజీరా మంచినీటి కొరత, రోడ్ల సమస్యలను త్వరలోనే విడతలవారీగా పరిష్కరించే చర్యలు తీసుకుంటానని, స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పిఏసి ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే మియాపూర్ డివిజన్‌లో ప్రతి కాలనీలో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్, మియాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుప్రజ, ఎఫ్ సిఐ కాలనీ వాసులు వెంకటేశ్వర్ రావు, హరి కృష్ణ, రాశిల్, రామకృష్ణ, జితేందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పగలు డంపు రాత్రి జంపు నవాబు పేట్ రాజాపూర్ సరిహద్దు ప్రాంతంలో జోరుగా సాగుతున్న ఇసుక దందా



(మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ) లోకల్ గైడ్ సెప్టెంబర్ 9(జడ్చర్ల) నవాబు పేట్ రాజాపూర్ సరిహద్దు ప్రాంతంలో జోరుగా సాగుతున్న ఇసుక అక్రమ దందా దుందుభి వాగు లో రెండు నవాబు పేట్ రాజాపూర్ మండలాల సరిహద్దు ప్రాంతంలో ఇసుక మాఫియా డాన్ , శేఖర్ రెడ్డి, మరియు, రామకృష్ణ, మాఫియా డాన్లుగా పేరు పొందారు జడ్చర్ల షాద్నగర్, హైదరాబాద్ పనసర ప్రాంతాలకు వీళ్ళ పేరు చెప్తే పోలీసులు సైతం సెల్యూట్ చేస్తారు అధికారుల అండదండలతో మూడు పూలు ఆరు కాయలుగా ఇసుక దందా కొనసాగిస్తున్నారు టన్నుల కొద్దీ మట్టిని తవ్వి పట్టపగలు జెసిబి లు ట్రాక్టర్ సహాయంతో మట్టిని ఫిల్టర్ చేసి క్రమంగా నగర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్మును పోగు చేసుకుంటున్నారు ఇసుక మాఫియా డాన్ చేదోడు ఆదోడుగా అధికారుల సైతం అండదండలతో నిరంతరం జోరుగా కొనసాగిస్తున్నారు ఒక్క రాత్రి మూడు నుంచి నాలుగు టిప్పర్ల ఇసుక రవాణా జడ్చర్ల మహబూబ్నగర్ షాద్నగర్, హైదరాబాద్ నగరాలలో చేరవేస్తున్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మరో కొత్త ఇసుక మాఫియా సులువు తీసుకొని పేరుకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అక్రమంగా తరలింపు పలు ఈ రెండు మండలాల మధ్య పోలీసులు సైతం ఇసుక మాఫియా డాన్ ప్రోత్సహిస్తున్నారు ఏ పత్రిక రిపోర్టర్ అయిన ఫోన్ సమాచారం ఇస్తే తిరిగి పలు ఎస్ఐలు సైతం ఫోన్ ద్వారా



మీపై ఫిర్యాదులు వస్తున్నాయి జాగ్రత్తగా ఉండండి అని సమాచారం చేరవేస్తున్నారు ఇలాంటి వ్యవస్థలో ఇసుక ఆగడాలకు దడుపు లేకుండా పోయింది ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి అక్రమా ఇసుక మాఫియాను అరికట్టాలని పలు రైతులు కోరుతున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి




రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): రాజేందర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రంగారెడ్డి జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ చంద్రా రెడ్డి పరిశీలించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఈ వీ ఎం గోడౌన్స్ ను తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను స్థితిగతులను అయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచ గ్రామంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే. చర్లకోల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సందర్భంగా విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు సరిపడా యూరియాను అందించి రైతులను ఆదుకోవాలి

సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 10 (కల్వకుర్తి) రైతులకు సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉష ని కలిసి యూరియా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాలలో రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా పంటలను నష్టపోయే పరిస్థితులు తలెత్తుతాయని, వెంటనే రైతులకు వీలైనంత తొందరగా యూరియా అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులను, పాడి పశువులను వదిలి యూరియా సెంటర్ల దగ్గర రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నప్పటికిని, రైతులకు మేలు జరిగే చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో పంట దిగుబడి రాదని, తద్వారా వ్యవసాయ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు. రైతులు రోజు మొత్తం యూరియా సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తే ఒకటి, రెండు యూరియా బస్తాలు మాత్రమే దొరకడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తమాదారం మాజీ సర్పంచ్ సాయిలు, కడ్తాల్ బీసీ మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్, గూద పర్వత్ కుమార్ యాదవ్,జంబుల అభిషేక్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు గారి జయంతి ఉత్సవాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మంగళవారం రోజు ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ రీజనల్ మేనేజర్ కార్యాలయం నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సంధర్భంగా రీజనల్ మేనేజర్ కార్యాలయంలోని ఆఫీసర్లు సిబ్బంది మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు రచనలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి కొనియాడడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో డి విజయభాను రీజనల్ మేనేజర్, కే భాను కిరణ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్, ఏ రవీందర్ ఏవో, సైదులు పిఓ, రవీందర్ సింగ్ ఈ ఈ, ఆంజనేయులు డిప్యూటీ ఈ ఈ, రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగిందని అన్నారు.

# పౌష్టికాహార కిట్స్ పంపిణి





నిజామాబాదు ,లోకల్ గైడ్ :టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రమైన రెడిక్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్స్ ని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఆంజనేయులు అందించారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ,వ్యాధితో బాధపడుతున్న వారికీ మా వంతు భాగస్వామిగా కిట్స్ ఇవ్వడం చాలా సంతోషం గా ఉందని అన్నారు . ఇంకా వీలైతే భవిష్యత్తులో ఈ సంఖ్య పెంచుతామని తెలిపారు . ఈ కార్యక్రమం లో రెడిక్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, లక్ష్మణ్,డీపీపీఎం నరేష్,విజయమాల, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నవీన్ మరియు ఆరోగ్య సిబ్బంది ఉన్నారు

# ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద లబ్దిదారులను గుర్తించాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో అర్హులైన గిరిజన పోడు పట్టాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ద్వారా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన గిరి జల వికాసం పథకం అమలుపై జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని 15 మండలాలలో




పోడు భూములలో పంటలు సాగు చేసుకుంటున్న 5009 మందికి 10,172 ఎకరాలకు సంబంధించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన పోడు భూములలో సాగు నీటి వసతి కల్పన కోసం సౌర గిరి జల వికాసం పథకం కింద దశల వారీగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలి దశ లబ్దిదారుల ఎంపిక కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర గిరి జల వికాసం పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం పక్కాగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల బాధలే కాళోజీ గొడవ, కాళోజీ తెలంగాణ ధిక్కార స్వరం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పారీ

## హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర, ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘమని, ఆయన తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు.ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచారని కొనియాడారు, ఆయన తుది శ్వాస వరకు కూడా సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు.కాళోజీ నారాయణరావు పేరిట విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ విజ్ఞాన కేంద్రం నిర్మిస్తామంటే 300 గజాల స్థలం కూడా ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున కాళోజీ కాళా క్షేత్రం నిర్మించామని అన్నారు.తెలంగాణ ఏర్పాటు సహా ప్రజల బాధలను కాళోజీ నా గొడవ పుస్తకం కవితల రూపంలో తెలిపారు కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి, మేకల బాబు రావు, తండమళ్ళ వేణు, హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్, డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు, దువ్వ కనకరాజు, పున్నం చందర్, పులి విక్రమ్, నాయకులు రవీందర్రావు, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, జానకి రాములు, దూలం వెంకన్న, శ్రీధర్ రావు, మహేష్, రఘు, శ్రీధర్, మూటిక రాజు, రాజ్ కుమార్, రామ్మూర్తి, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, ఆర్ కే నరేంద్ర, సృజన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం

**గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు**

**పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్**

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు,



జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ. 22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ-స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల ప్రాతిపదికన కాకుండా దేశానికి భావిభారత పౌరులను అందించే సంకల్పంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు. సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు . దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అయితే, గతేడాది సాధించిన ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు నమోదు చేసేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వార్షిక పరీక్షలకు కనీసం ఆరు మాసాల ముందు నుండే నిర్దిష్ట ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ బడులలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, క్రీడా మైదానాలు, సరిపడా తరగతి గదులు, ఆహ్లాదకర వాతావరణం, అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకనూ అవసరమైన బడులలో వసతుల మెరుగు కోసం ప్రభుత్వం జిల్లాకు రూ. 42 కోట్ల నిధులను కేటాయించిందని, సదుపాయాల కల్పన కోసం వీటిని వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులపై, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ట్రిపుల్ ఐ.టీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు పొందేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు. విద్యారంగంతోనే సమాజ ప్రగతి, అన్ని రంగాల అభివృద్ధి ఆధారపడి ఉంటాయని అన్నారు. దీనిని గుర్తిస్తూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని అన్నారు . బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, అధునాతన శాస్త్ర, సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలని అన్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్, టి.సురేష్ కుమార్, డి.రవీందర్, సి.హెచ్.రాంప్రసాద్, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు జి.రాజశేఖర్, ఎస్.మల్లేష్, బి.శ్రీనివాస్ రాజు, ఓ.శ్రీనివాస్, ఎం.ప్రశాంత్ కుమార్, ఎన్.శ్రీనివాస్, పి.గణేష్, హెచ్.స్రవంతి, సయ్యద్ అబ్దుల్ నయీం, పి.గంగాధర్, ఎం.సుజాత, ఏ.లక్ష్మీనారాయణ, టి.సాయిలు, ఏ.స్వప్న, ఎస్జీటీలు, పీ.ఈ.టీలు బి.శివకుమార్, పెద్ది రమణ, షేక్ అబ్దుల్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నంబి శ్రీనివాస్, ఎన్.విజయలక్ష్మి, ఏ.రాజు, వి.సునీత, టి.వెంకటేశ్వర్లు, వై.శ్రుతిమ, అల్తాఫుద్దీన్ పర్వేజ్, డి.నరేంద్రశేఖర్, స్పెషల్ అవార్డ్స్ విభాగంలో సి.హెచ్.శంకర్, టి.సాయన్న, ఎండీ.హాఫీజుద్దీన్, ఆదిల్ అహ్మద్, నెల్ల శ్రీనివాస్, జి.కిషన్, ఎస్.శ్రీనివాస్, డీ.సునీత, కె.సుజాత, ఏ.రమేశ్ లను ఘనంగా సత్కరించారు. గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా బస్తీలో సిసి రోడ్లు వేయించాలని ఎమ్మెల్యేకు స్థానికుల వినతి



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్):మా బస్తీల్లో చాలాకాలంగా గుంతల మయంగా మారిన రోడ్లతో ఇబ్బంది పడుతున్నామని, అందుకోసం తమరు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్లను వేయించాలని బాబు రెడ్డి నగర్ వాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు మై లార్డేవ్ పల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని కోరారు. చాలా ఏళ్లుగా బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ లలో అధ్వాన్నమైన రోడ్లు, రోడ్లపై పారుతున్న మురుగునీటితో స్థానిక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులకు చెప్పి ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యా క్రమము లో జిహెచ్ఎంసి మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాసు పల్లపు జగన్ రవి ముదిరాజ్ ఓరుగంటి మల్లేష్ సురేష్ దుర్గాప్రసాద్ నవీన్ యాదయ్య బక్కారెడ్డి జంగీర్ ఆంజనైలు రాకేష్ గిరి పోలా ప్రభాకర్ రవిందర్ రెడ్డి తదితరులు పాలోగొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం -

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)ప్రతి అడుగు పాలకుర్తి అభివృద్ధి కోసమే అని సంకల్పంతో ముందుకు సాగుతున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరో కీలక అడుగు వేశారు. మంగళవారం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నమై, సాయంత్రం నిధుల కోసం రాష్ట్ర రాజధానిలో ఉన్నతాధికారులు, మంత్రులను కలుస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పట్టుదల మరోసారి కనిపించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వేర్ హౌస్ కార్పొరేషన్ ఎండి కొర్ర లక్ష్మీ ని మంగళవారంరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో దేవరుప్పుల మండలానికి 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆధునిక గోదాం అవసరం ఉన్నదని వివరించారు. స్థానిక రైతులు ఉత్పత్తి చేసే ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడం, వ్యవసాయోత్పత్తులకు సరైన రక్షణ కల్పించడం కోసం ఈ గోదాం అత్యవసరమని ఎమ్మెల్యే తెలియజేశారు.ఎమ్మెల్యే విన్నపంపై సానుకూలంగా స్పందించిన వేర్ హౌస్ కార్పొరేషన్ ఎండి కొర్ర లక్ష్మీ వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే గోదాం స్థాపనకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి %శ్రీ% మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు అహర్నిశలు శ్రమించి పండించే ధాన్యాన్ని నష్టం లేకుండా నిల్వ చేసుకోవడానికి గోదాంలు కీలకం. 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ఏర్పాటవుతే రైతులకు పెద్ద ఊరట లభిస్తుంది. పాలకుర్తి అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి అడుగు ప్రజల శ్రేయస్సుకోసమే అని అన్నారు.నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా రైతులు, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఎమ్మెల్యే కృషిని అభినందించారు.

# నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పని తీరుపై కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పని తీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై పన్ను వసూళ్లలో ప్రగతి, న్యూ అసెస్ మెంట్, మ్యుటేషన్ దరఖాస్తుల ఫైళ్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘ కాలం నుంచి పలు మ్యుటేషన్ ఫైళు పెండింగ్ లో ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటి విషయమై సంబంధిత జోన్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ప్రశ్నించారు. సత్వరమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, తద్వారా నగర పాలక సంస్థకు ఆదాయం కూడా సమకూరుతుందని కలెక్టర్ సూచించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్ధీకరణ, ఎల్.ఆర్.ఎస్, ఇంజనీరింగ్ పనుల పురోగతి తదితర అంశాలకు సంబంధించిన పనితీరును సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. 100 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# గంధమల్ల లో చెక్ డ్యాం ను నిర్మించాలి



తుర్కపల్లి, సెప్టెంబర్ 9(లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చెక్ డ్యాం ను నిర్మించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల ప్రభాస్ యోజన కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల భారీ వర్షం నీటి ప్రవాహంతో కొట్టుకపోయిన ఎస్సీ కాలనీలోని పెద్దబాయి చెక్ డ్యాం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు కొట్టు పైన చెక్ డ్యామ్ ఇప్పటివరకు ఏ అధికారులు సందర్శించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. చెక్ డ్యాం కింద సుమారు 50 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, చేతికి వచ్చిన పంట కళ్ళముందే నష్టపోతున్నారని ఈ చెక్ డ్యాం ను వెంటనే పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శిలు బినారం కనకయ్య, ఏడుముళ్ళ ఆంజనేయులు, సీనియర్ నాయకులు జక్కుల వెంకటేష్, బూత్ అధ్యక్షుడు భిన్నారపు నర్సింలు, బోళ్ల జహంగీర్, నాగరాజు పాల్గొన్నారు

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలి



తుర్కపల్లి, సెప్టెంబర్ 9 (లోకల్ గైడ్)ఈనెల 19,20,21 తేదీల్లో హైదరాబాదులో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరిరెడ్డి, జిల్లా కోశాధికారి తునికి దశరథ, రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల ఉప్పల రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలువేరు ప్రవీణ్ ,తుర్కపల్లి మండల అధ్యక్షుడు ధ్యాన బోయిన రమేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏషాల శారద, జిల్లా గౌరవ సలహాదారుడు ఏషాల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్ ,జిల్లా కార్యదర్శి పసుల సత్యనారాయణ ,మండల ప్రధాన కార్యదర్శి కసర బోయిన నాగరాజు, చందర్ నాయక్, కొండల్, పప్పోజు సురేందర్ చారి, సిద్దంకి మహేష్ ఆకుల శ్రీనివాస్ ధ్యాన బోయిన నరసింహ పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు

## షేక్ ఫరూక్ జన్మదిన వేడుకలు.




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరూక్ తన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కుటుంబ సభ్యులతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏ ఏ ఎఫ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ సమస్త ద్వారా అనాధ పిల్లలకు భోజనాలు, స్వీట్స్ పంపిణీ చేయడం విశేశాం, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ భగవంతున్ని కోరారు. ఫరూక్ మాట్లాడుతూ నాకు చాలా సంతోషంగా ఉంది ఇల అనాధ పిల్లలతో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకు దేవుడిచ్చిన వారమని అన్నారు, నాకు వీలున్నప్పుడల్లా నాతోటి స్నేహితులతో కలిసి వీలైనంతవరకు అనాధ పిల్లలకు నాకు అయినంత సహాయం చేస్తానని చెప్పుకొచ్చారు.

### కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్, మెడికల్ క్యాంపు

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్'



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్, మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ క్యాంపులో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే రోగ నిర్ధారణ చేసి సరియైన చికిత్సలు అందించడం జరిగిందని వారు తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలకు అందుబాటులో లేని వైద్యమునకు ప్రభుత్వ ఉన్నత దావకానలకు రెఫర్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ సందర్శించి విద్యార్థులతో ఈ క్రింది విషయాలను వివరించడం జరిగినది ఆరోగ్యమే మహాభాగ్యము విద్యార్థినీ విద్యార్థులు దేశ సంపద వీరంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అన్ని రంగాలలో రాణిస్తుంది అందుకొరకు గాను రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణకు విద్యార్థిని విద్యార్థులకు వినూతనమైన పౌష్టిక ఆహార కార్యక్రమమును ప్రవేశపెట్టి అందించడం జరుగుతుంది అన్నారు. ఇందులో ప్రధానంగా పోషణ్ అభయాన్ పథకం కౌమార బాల బాలికలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం లోపం లేకుండా చేయడం ప్రధాన ఉద్దేశం పోషక విలువలు ఉన్న ఆహార వస్తువులపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి దీనికోసం ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు వారి. టాక్ ,టెస్ట్, ట్రీట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపినారు .మన జిల్లా కలెక్టర్ వినూతనమైన ఆలోచనలతో వరంగల్ జిల్లాలో కిషోర్ రక్ష కార్యక్రమమును ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలలో వసతి గృహాలలోని విద్యార్థినీ విద్యార్థులను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు. వారి ఆదేశం ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వసతి గృహాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ఈ కార్యక్రమము నిర్వహించబడును విద్యార్థినీ విద్యార్థులు వారి ఆరోగ్య సమస్యలను వివరించినట్లయితే వారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించబడునని తెలిపినారు. విద్యార్థులలో రక్తహీనత లోపం ఉండడం వలన వారు శారీరకంగా మానసికంగా ఎదుగుదల లేక వారి మనోవికాసము ప్రగతి వైపు లేకపోవడం నష్టం జరుగుతుందని అట్టి వారిని గుర్తించి వారికి అందించవలసిన పౌష్టిక ఆహారమును గురించి వివరించి అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి ఓ కొరనేల్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



మిడ్జిల్ సెప్టెంబర్ 9(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిది లోని వస్పూల, మిడ్జిల్ మండల కేంద్రం లోని కస్తూరిబా విద్యాలయం విద్యార్థులకు మంగళవారం వైద్య సిబ్బంది హెల్త్ క్యాంప్ నిర్వహించి హాస్టల్ విద్యార్థులందరికి పరీక్షలు నిర్వహించి,అవసరం ఉన్నవారికి మందులు పంపిణి చేశారు భైరంపల్లి గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి క్యాంపులో 100 మందికి పరీక్షలు నిర్వహించారు . అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పల్లె దావకారణ డాక్టర్స్ డాక్టర్ శశాంక్ , డాక్టర్ చెన్నమ్మ సిహెచ్ఓ ఆయుబ్ ఖాన్, సూపర్వైజర్స్ ప్రసాద్ ,సునంద, హెల్త్ అసిస్టెంట్ దేవయ్య ,సంపత్ ,జంగయ్య, జివిఎమ్ నరేష్, ఏఎన్ఎంలు జ్యోతి, పారిజాత ,శ్రీదేవి ,మరియు ఉపాధ్యాయురాలు వార్డెన్, గ్రామ పంచాయితీ సెక్రెటరీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాళోజి ఆలోచనలు నేటి యువతకు ఆదర్శం

### జిల్లా ఎస్పీ జానకి,



మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్9(లోకల్ గైడ్):(పాలమూరు టౌన్) కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి, కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాళోజి కవిత్వం ద్వారా సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన రచనలు, ఉద్యమాలు ప్రజలకు చైతన్యం నింపాయి. కాళోజి ఆలోచనలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయి. యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలి" అని పేర్కొన్నారు. కాళోజి సాధారణ ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో వెలిబుచ్చి, అణగారిన వర్గాల కష్టాలను ప్రతిబింబించారని, ఆయన కవిత్వం ప్రజల హృదయాలలో ఎల్లప్పుడూ నిలిచిపోతుందని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఓ రుక్మిణి భాయి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, రవి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



మిడ్జిల్ సెప్టెంబర్ 9(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రం లోని కస్తూరిభా విద్యాలయం లో మంగళవారం తెలంగాణ వైతాళికుడు కాలేజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక కళారూపాలైన ఒగ్గు కథ, డప్పులు,బంజారా నృత్యాలు మొదలైన కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## యూరియా కోసం రైతులు పడిగాపులు



మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్9(లోకల్ గైడ్):నవాబు పేట్ మండలం పరిధిలో కాకర్లపాడు గ్రామం రైతు వైదిక దగ్గర రైతులు భారీగా బారులు లైన్ గా ఎండలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజాపాలన వ్యవస్థలో ప్రజలకు అవస్థలు రైతన్నకు తీరని కష్టం యూరియా సరఫరా కేవలం 2 70 బ్యాగులు రాదా రైతులు 500 మంది పైగా ఉదయం నుంచి పడిగాపులు కాస్తూ ఉండగా పెద్ద రైతుల నుండి చిన్న రైతుల వరకు యూరియా కొరత ఉన్నందువలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాని ఇవ్వాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక రైతుకు ఒకే బ్యాగు ఇవ్వడంతో సరిపోవడం లేదు కనీసం ఎకరాకు రెండు చొప్పున యూరియా బస్తాలు ఇవ్వాలని రైతులు అగ్రికల్ సొసైటీ ఆఫీసర్లకు విన్నపించుకుంటున్నారు

### మహిళ భద్రతకు అధికారులు

## సమన్వయంతో పనిచేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మహిళల భద్రత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, సెప్టెంబర్-09: (లోకల్ గైడ్)మహిళ భద్రతకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళల భద్రత పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం జిల్లాలో పనిచేస్తున్న సఖి సెంటర్, భరోసా సెంటర్, మహిళా పోలీస్ స్టేషన్లు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భరోసా సెంటర్ కు వచ్చే పోక్సో కేసులను తప్పకుండా సఖి కేంద్రం దృష్టికి తీసుకొని వచ్చి బాధిత మైనర్ బాలికలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు కల్పించాలని ఆయన కోరారు. సఖి సెంటర్ కు, పోలీస్ స్టేషన్ కు ఎక్కువ శాతం గృహ హింస కేసులు వస్తున్నాయని, కాబట్టి మహిళా పోలీస్ స్టేషన్, సఖి కేంద్రం ఒకే విధమైన కేసులు పర్యవేక్షించే ఎప్పుడూ కలిసి పని చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా పోలీస్ స్టేషన్ లో ఇద్దరు పోలీసు అధికారులు ఎక్కువ కేసులు డీల్ చేయడం కష్టమని సఖి సెంటర్లు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులలో సఖీ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని, ప్రతి కేసును ఆరు నెలలపాటు ఫాలో అప్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెల అన్ని వింగులు సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, బాధిత మహిళలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లో మహిళలకు సంబంధించి నమోదయ్యే ఎఫ్ ఐ ఆర్ వివరాలు భరోసా వారి నుండి సేకరించి బాలల రక్షణ విభాగం కు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏసీబీ కృష్ణ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గోన్నారు

## ఎర్రగుంట చెరువును పరిశీలించిన తహసిల్దార్ కృష్ణ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట చెరువును బెల్లంపల్లి తాహసిల్దార్ ఎల్ కృష్ణ,ఆర్ఐ మురళి,ఇరిగేషన్ డిఈ,ఎఈ,ఇన్ స్పెక్టర్ లు తమ సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు.ఎర్రకుంట చెరువు గండి,ఆక్రమణకు సంబంధించి రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక,గ్రామస్తుల ఫిర్యాదులపై,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సర్వే నిర్వహించారు.ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్లు కలిపి14ఎకరాల భూమి ఎర్రకుంట చెరువు విస్తరించి ఉందని,ఎఫ్ టి ఎల్ లో ఉన్న రియల్ ఎస్టేట్ పోల్స్ ను బుధవారం తొలగిస్తామని,ఆక్రమణల తొలగింపు పనులు వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని తాహసిల్దార్ తెలిపారు.అదేవిధంగా ఇసుక బస్తాలతో తాత్కాలిక గండి పూడ్చివేత పనులు జరుగుతాయని ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు.అక్రమణలను వెంటనే తొలగించాలని సిబ్బందికి తాహసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు.2రోజులలో పూర్తి నివేదిక జిల్లా పాలన అధికారి,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ లకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు మని రామ్ సింగ్,చాంద్ పాషా,అంబాల మహేందర్,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### 1104 యూనియన్

## నల్గొండ డివిజన్ నూతన అధ్యక్షుడిగాపురం రాంబాబు

### కార్యదర్శిగా తిరుగుడు శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్, నల్లగొండ డివిజన్ సర్వసభ్య సమావేశం స్థానిక రత్న ఫంక్షన్ హాల్ నందు జరిగినది తదానంతరం నల్గొండ డివిజన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. డివిజన్ అధ్యక్షులుగా: పురం రాంబాబు డివిజన్ కార్య నిర్వాహ అధ్యక్షులుగా : డెంకల సత్యనారాయణ , డివిజన్ కార్యదర్శిగా : తిరుగుడు శ్రీనివాస్ , డివిజన్ అదనపు కార్యదర్శిగా : రామావత్ బాలు , డివిజన్ సంయుక్త కార్యదర్శిగా : ఎస్ లింగస్వామి ఎన్నికైనారు . ఈ ఎన్నిక నల్లగొండ జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ. నిమ్మ చెట్ల వెంకటయ్య, అధ్యక్షులు టి జైపాల్ రెడ్డి, కంపెనీ కార్య నిర్వాహ అధ్యక్షులు నేతకాని వెంకన్న, మేరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది

### అంబేద్కర్ విగ్రహం చూపుడువేలు

## విరగొట్టిన దుండగులను అరెస్టు చేసి శిక్షించాలి



జడ్చర్ల సెప్టెంబర్ 9( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహం చూపుడువేలు విరగొట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని మంగళవారం రోజు మహబూబ్ నగర్ డిఎస్పి ని అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు కలవడం జరిగింది. మహబూబ్ నగర్ డి.ఎస్.పి సానుకూలంగా స్పందించి విచారణ జరుగుతుంది. త్వరలోనే వారిని గుర్తించి అరెస్టు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోయపల్లి నరసింహులు. కావలి కృష్ణయ్య. సిరిసనోళ్ల బాలరాజు. టీచర్ నరసింహులు. ఆరేళ్ల యాదయ్య. మరియు బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు లక్షల లంచం తీసుకుంటూ

## పట్టుబడ్డ మహిళా అధికారి






లోకల్ గైడ్, గండిపేట్ : నాలుగు లక్షల రూపాయలను లంచం తీసుకుంటుండగా నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపరింటెంట్ ఆఫీసర్ మనీ నిహారిక ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డారు . మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో పక్క సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీస్పీ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ... మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ తన కొన్న ప్లాట్ కు ఎల్ఆర్ఎస్ ప్రోసిడింగ్ ఇవ్వాలని టిపిఓను కోరగా తాను 10 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు బాధితులు తెలిపారు అన్నారు. దీనికి బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా నాలుగు లక్షల రూపాయలను మున్సిపల్ కార్యాలయంలో మహిళా అధికారి మనీ నిహారిక తీసుకుంటుండగా ఏసీబీ డీస్పీ అధికారులకు పట్టుబడ్డారు. ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే ఏసీబీ కార్యాలయానికి నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని లేదా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఏసీబీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏసీబీ డీస్పీ అధికారి శ్రీధర్ పేర్కొన్నారు.

## విధులు పట్ల అంకితభావంతో పని చేయాలి.

### - పెద్దేముల్ ఎస్సై వేణు కుమార్.

### - బదిలీపై వెళ్లిన పోలీసులను సన్మానించిన పోలీస్ సిబ్బంది.




లోకల్ గైడ్/ తాండూర్: విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని పెద్దేముల్ ఎస్సై వేణుకుమార్ తెలిపారు. మంగళవారం, పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో గత ఐదు సంవత్సరాల నుంచి ఎంతో నిబద్ధతతో,చట్టానికి లోబడి...ఎలాంటి అవినీతి పాల్పడకుండా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించిన సంతోష్ కుమార్,రవి,ధన్ రాజ్,మాసయ్య...పోలీస్ కానిస్టేబుల్ లను, పోలీస్ సిబ్బందితో కలిసి శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై వేణుకుమార్ మాట్లాడుతూ.. చట్ట పరిధిలో మన బాధ్యతలను, విధులను పూర్తి నీబద్ధతతో,నిజాయితీగా, శ్రద్ధతో నిస్వార్థంగా చేయాలని అన్నారు.అప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా, భవిష్యత్తులో మంచి పదోన్నతులు పొందడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వేణు కుమార్,హెడ్ కానిస్టేబుల్ రమేష్, రఫిక్, భీంరెడ్డి,ముంతాజ్,ఆంజనేయులు, రవీందర్ రెడ్డి,మురలీ,తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల రిజర్వేషన్ పై కుట్రలు మానుకోవాలి

## ఉద్రిక్తంగా లంబాడీల ఆత్మగౌరవ మార్చ్

## లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా గుగులోత్ రాజు నాయక్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):లంబాడీల రిజర్వేషన్ పై కుట్ర చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మానుకోవాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డా.గుగులోతు రాజు నాయక్ పిలుపునిచ్చారు.ఈరోజు హనుమకొండ నక్కలగుట్ట తాను నాయక్ విగ్రహం వద్ద లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన లంబాడి ఆత్మగౌరవ మార్చ్ లో వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 ద్వారా 1976లో ఎస్టీ జాబితాలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, రాష్ట్రపతి ముద్ర ద్వారా ప్రత్యేక బిల్ చేసి ప్రత్యేక భాష, వేషం, సంస్కృతి, సాంప్రదాయాలు, తండాలను ఏర్పాటు చేసుకొని ఉన్న లంబాడీలను ఎస్టి జాబితాలో ఇందిరాగాంధీ నాయకత్వంలో చేర్చారని కావాలని రాజకీయ కుట్రతోనే అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు మరియు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఇందులో లంబాడీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్యాంగాన్ని నమ్ముకుని ఈ దేశ మూలవాసులుగా ఉన్న లంబాడీలు స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో, రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను అర్పించి కొట్లాడి ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్రానికి ముందు తెలంగాణ ప్రాంతం నిజాం స్టేట్ లో ఉండడంవల్ల ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి 1948 ఆపరేషన్ పోలో తర్వాత విమోచనం రావడం వల్ల లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో తప్పిదం జరిగిందని 25 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్టీలను కించపరుస్తూ పిటిషన్లు దాఖలు చేసి లంబాడి ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ అయోమయానికి గురిచేయడం సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ లంబాడి ఆత్మగౌరవ మార్చ్ కు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుంచి మండలాల నుంచి అనేకమంది లంబాడీలు కదిలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఉదయ్ సింగ్, ఆంగోత్ భద్రయ్య, కెలోతు బిక్షపతి నాయక్, లకవతు రవీందర్ నాయక్, అశ్విన్ రాథోడ్, దుంగ్రోతు కిషోర్ నాయక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వెంకట్ నాయక్, రమేష్ నాయక్, అశోక్ నాయక్, కునుసోతు మురళి నాయక్,విజయ్ నాయక్, భూక్య రాజు నాయక్, డాక్టర్ చందు నాయక్, హేమ నాయక్ కరెంట్ గిరిజన జేఏసీ అజ్మీరా శ్రీరామ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, రమేష్ రాథోడ్,కుర్ర శోభన్,మంత్రు నాయక్, సుభాష్ నాయక్,పోరిక రాహుల్, జగన్ నాయక్,వాలు నాయక్,సంతోష్ నాయక్,రాయల్ లంబాడీ విజయ్, గోపాలపూర్ అధ్యక్షులు జవహర్ నాయక్, కేయూ తిరుపతి, అనూష అజ్మీరా, బానోతు శిరీష, నవ్యశ్రీ, సంగీత, ఆర్ట్స్ కళాశాల అనిల్ , కెడిసి కళాశాల నవీన్ నాయక్, బోడ నరసింహ,భూక్యా భద్ర,దీన్ దయాల్నగర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు




# సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తుల స్వీకరణ.

- 1-2 ఎకరాల భూమి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- పెద్దేముల్ మండల ఏవో పవన్ ప్రీతం.
- సాగు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచే దిశగా దృష్టి.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వం రాయితీపై అందించే వ్యవసాయ పనిముట్ల కోసం అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారీ పవన్ ప్రీతం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ సాగు పనులు చేసేందుకు రైతులకు కూలీలు దొరకని పరిస్థితి నెలకొంది. పంటల సాగులో కూలీల కొరత తీవ్రంగా వేధిస్తున్న సమయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీపై యంత్రాలు రైతులకు ఎంతగానో మేలు చేస్తాయని అన్నారు. మార్కెట్లో ఆధునిక యంత్రాలు కొనడం చిన్న సన్నకారు రైతులకు కష్టతరమవుతుందని ప్రభుత్వం గుర్తించి,సబ్సిడీ ద్వారా అర్హులైన రైతులకు అందించేందుక,వ్యవసాయ శాఖ అధ్వర్యంలో...కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో,పథకం అమలు చేయబడుతోందని అన్నారు.ఈ పథకం క్రింద బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు,రోటోవేటర్లు, సీడ్ డ్రిల్, ఎంబి నాగలి, పవర్ టిల్లర్, స్ట్రా బెయిలర్, బ్రష్ కట్టర్, కేజ్ వీల్స్ వంటి వ్యవసాయ పరికారాలు 40-50 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.సబ్సిడీపై యంత్రాల అందజేత. ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, మిగతా పురుష రైతులకు 40 శాతం సబ్సిడీ,స్త్రీ రైతులకు 50శాతం సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకోవాలంటే క్లస్టర్లలో ఉన్న వ్యవసాయ విస్తర్ణ అధికారి (ఏఈఓ), వ్యవసాయ అధికారికి సంబంధిత పత్రాలు సమర్పించాలని సూచించారు. సబ్సిడీ యంత్రాల కోసం కావలసిన పత్రాలు. రైతు పట్టా పాస్బుక్,ఆధార్ కార్డ్,సాయిల్ హెల్త్ కార్డ్,ట్రాక్టర్ ఆర్.సి, మరియు లైసెన్స్,4 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు,బ్యాంక్ ఖాతా పాస్బుక్ జిరాక్స్,దరఖాస్తు ఫారం ఇవ్వాలని స్పష్టీకరించారు.ఇంకా పూర్తి వివరాల కోసం ఈ క్రింది నంబర్లకు 8977769039,897776908,8977769038 కాల్ చేయాలని అన్నారు.

# భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలి

- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.



లోకల్ గైడ్/తాండూర్: భవిష్యత్తులో రాజకీయరంగంలో ఉన్నతంగా రాణించాలని తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ యంగ్ అండ్ డైనమిక్ యువ నాయకుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, వికారాబాద్ జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శాలువా, పూలదండలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో రాజకీయంతో పాటు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని మైపాల్ రెడ్డిని అభినందించారు

# టిజేఎంయు కొత్తగూడెం అధ్యక్షులుగా రాము నాయక్



కొత్తగూడెం( లోకల్ గైడ్ ):జర్నలిస్టు మీడియా యూనియన్(టిజేఎంయు)కొత్తగూడెం మండల అధ్యక్షులుగా బానోత్ రాము నాయక్ ను జిల్లా అధ్యక్షులు కురుమళ్ళ శంకర్, స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొప్పుల రమేష్ నియమించారు. ఈ సందర్భంగా రామనాయక్ మాట్లాడుతూ.. మండలంలోని విలేకరుల సమస్యలను తన సమస్యలుగా భావిస్తానని ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు రాము నాయక్ ను అభినందించారు.

# 4 లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ టీపీవో

-పట్టుబడ్డాక బోరున విలపించిన మణిహారిక

-ఓ ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ విరుచుకుపడుతోంది. దాదాపు ఆర్నెళ్ల నుంచి రోజుకో అధికారి ఏసీబీకి పట్టుబడుతూనే ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ పంజా విసురుతున్నా లంచగొండి అధికారులలో ఏమాత్రం మార్పు రావడం లేదు. ఇవాళ హైదరాబాద్ శివారు నార్సింగి మున్సిపాలిటీలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి నుంచి రూ.4 లక్షలు లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక రెడ్ ఆంధ్రాయిడ్ గా పట్టుబడ్డారు. ఓ ప్లాట్ క్లియరెన్స్ కోసం మణిహారిక రూ.10 లక్షలు డిమాండ్ చేసింది. మంగళవారం రూ.4లక్షలు తీసుకుంటుండ గా, విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన తర్వాత మణిహారిక బోరున విలపించారు.

# సూర్యాపేట జిల్లా ఏరియా హాస్పిటల్ లో

## వైద్యుల సౌకర్యార్థం మెడిసిన్స్ వ్యాక్సిన్స్, భద్రపరచుటకు రెండు ఫ్రిజ్లను డొనేట్ చేసిన డాక్టర్ ఉపేందర్



లోకల్ గైడ్ సెప్టెంబర్ 9 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్సూర్యాపేట జిల్లా కేంద్రం..సెప్టెంబర్ 9 సూర్యాపేట ఏరియా హాస్పిటల్(లో వైద్యులకు సౌకర్యార్థం మరియు హాస్పిటల్ కి వచ్చే రోగులకు ఉపయోగపడే అన్ని రకాల మెడిసిన్, వ్యాక్సిన్, కాలమానమును పెంపొందించుటకై , భద్రపరచుటకు ,డాక్టర్ ఉపేందర్,, జి జి హెచ్ ఏరియా హాస్పిటల్ సూర్యాపేట కు డొనేట్ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ జనార్ధన్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ ధర్నాకు పిలుపు

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల సమస్యలపై అఖిలపక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండలంలో రైతులు యూరియా లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణం రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలని, అదేవిధంగా 2వ ప్రధాన సమస్య ప్రదాన రహదారులు భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వలన రోడ్లు మొత్తం పాడై పోయినందువలన తక్షణం మరమ్మతులు చేయాలి అని ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నాకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# టీ జే యూ ఆధ్వర్యంలో నిర్వహించే మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## .....టీ జే యూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్ మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అనుబంధం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అమీర్ పేటలో నిర్వహిస్తున్న మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లీగల్ అడ్వైజర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు విచ్చేస్తున్నారని కావున మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టులు హాజరై మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




లోకల్ గైడ్ కరీంనగర్ సెప్టెంబర్ 9:ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. తెలంగాణ భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల/అయిజ, లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్లు నిర్మించగలిగేలా సలహాలు ఇచ్చి,పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయిజ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నం.6 లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లలో మొత్తం 12 ఇళ్లకు మంజూరు అయినట్టు అందులో 5 రూఫ్ లెవెల్, 7 బేస్మెంట్ లెవెల్ ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ ఇంజినీర్లు, అధికారులు లబ్ధిదారులను తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్లను నిర్మించడానికి అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వ నిధులను ఎప్పటికప్పుడు డబ్బులు వారి ఖాతాకు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు కేవలం కూలీ మరియు రవాణా చార్జీలను మాత్రమే చెల్లించవలసి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇసుక,మట్టి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల నుండి ఇళ్ల నిర్మాణానికి ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకొని, పనులను వేగంగా పూర్తి చేయాలని, దశలవారీగా డబ్బులు ఖాతాలో వెంటనే జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదులు,మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, హౌసింగ్ ఎ.ఈ వంశీ,వార్డ్ ఆఫీసర్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్వ్యవసాయ,మార్కెటింగ్ ,సహకార మరియు చేనేత,





ఖమ్మం,: లోకల్ గైడ్: రాష్ట్వ్యవసాయ,మార్కెటింగ్ ,సహకార మరియు చేనేత,జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారిని మంగళవారం సాయంత్రం మంత్రుల నివాససముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసి మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని వినతిపత్రం అందచేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల ఫోరం

## పాలేరు నియోజకవర్గ చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత షూస్ పంపిణీ

మంత్రి పొంగులేటి

శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం



ఖమ్మం,కూసుమంచి : లోకల్ గైడ్ :పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది.మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు.కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కేకలేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ“ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత”. తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం”

## రహమత్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు

-శంకుస్థాపన చేసిన మంత్రులు

తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకట్ స్వామి



జూబ్లీహిల్స్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎఫ్ నగర్, శ్రీరామ్‌నగర్ బస్తీలలో రూ.2.3 కోట్ల వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్లరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణు రవీందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ..ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అవసరాన్ని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి సాధ్యమైందని, బీఆర్ఎస్ పాలనలో మాత్రం అభివృద్ధి పనులు జరగలేదని పేర్కొన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారాల కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిని డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ -2025ను ప్రారంభించిన గవర్నర్..జిష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్–2025 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జైళ్ళు, శిక్షణ సేవల విభాగం, కేంద్ర హోంశాఖకు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొదటిసారిగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఎక్స్‌పో, జైలు ఉత్పత్తుల స్టాల్స్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణాత్మక చర్యలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచి ప్రవర్తన కనబరిచిన 231 మంది ఖైదీలను ముందుగానే విడుదల చేయడం, వారిని పునరావాసం చేయడానికి ఇంధన స్టేషన్ లో ఉద్యోగాలు, మహిళలకు కుట్టుమిషన్ల వంటి సహాయాలు అందించడం నిజమైన సంస్కరణకు ప్రతీక అని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ఈ మీట్‌లో 21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1222 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు.



మొత్తం 36 విభాగాలలో ప్రొఫెషనల్, క్రీడా, సాంస్కృతిక పోటీలు జరుగనున్నాయి. టెక్నాలజీ ఎక్స్‌పోలో ఆధునిక జైలు సాంకేతిక పరిజ్ఞానాలు, ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 11 వరకు కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (హోం) రవి గుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ బి.శివధర్ రెడ్డి, విజిలెన్స్అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ అదనపు డీజీపీ రవి జోసెఫ్ లోక్కు, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, జైలు శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా తదితరులు పాల్గొన్నారు

## : సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండలో సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణసేవాలాల్ మహారాజ్ ఆలోచనలు సమాజానికి దిశానిర్దేశం జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్హనుమకొండ పబ్లిక్ గార్డెన్ గ్రంథాలయం ఎదురుగా సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్య క్షుడు సిద్దు నాయక్ అధ్యక్షత వహించా రు. జెండా ఆవిష్కరణ అనంతరం సభ లో నాయకులు మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు, బోధనలు నేటి తరానికి దిశానిర్దేశంగా నిలుస్తాయని వా రు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, విద్యా అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చా రు. యువత సమాజ మార్పులో కీలకపా త్ర పోషించాల్సిన అవసరం ఉందని, సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఈ తరానికి ప్రేరణనిచ్చేదని అన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవాలాల్ ఆంగోత్ సుధాకర్ నాయక్, మానవత్ శంకర్ నాయక్,అర్పిత నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు కిషన్ నాయక్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు వెంకన్న నాయక్ బానోత్ గద్దర్ నాయక్, బాదావ త్ ప్రదీప్ నాయక్, మాలోతు వీరన్న నాయక్, బోడ బాలు నాయక్, మాలోతి తిరుపతి నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నేడు మంగళవారం నా షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలంగాణ భాషా దినోత్సవా'న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు సమావేశమై, తమ ప్రసంగాల ద్వారా కాళోజీ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు మాట్లాడుతూ కాళోజీ బాల్యం, విద్యాభ్యాసం జరిగిన తీరును వివరించారు. కాళోజీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరును వివరించారు. 'నా గొడవ'లోని కవితలను చదివి వినిపించారు.'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక' అని కాళోజీ ప్రస్తావించిన అంశాన్ని ఉటంకించారు.మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు మొదలైన మహనీయులతో కాళోజీకి మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.కమల మాట్లాడుతూ జంతువులు, పక్షులు కూడా తమదైన శైలిలో మాట్లాడుకుంటాయని, భావం వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని తెలియజేశారు. విద్యార్థులు చక్కని తెలుగు భాషా నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని వినిపించారు. తెలుగు అధ్యాపకులు డా.ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజాకవి వేమన తర్వాత ఆ కీర్తి గడించిన ప్రజాకవి కాళోజీ అని ప్రస్తావించారు. భాషలో ఉన్న వివిధ మాండలికాల సమాహారంగా తెలుగు భాషను అభివర్ణించారు. మరొక తెలుగు అధ్యాపకులు కె.కృష్ణవేణి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, అధ్యాపకులు జి.విజయ జ్యోతి, డి.దేవయ్య, డా.జయ కాగడ, డా.పి.సత్యనారాయణ, డా.నదీరా బేగం, డా.అనురాధ, యాదగిరి, అరుణ, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళిలతో పాటు శివ శంకర్, రాధ, శిరీష, నరేశ్ మొదలైన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.

## ప్రజా కవి శివారెడ్డిని పరామర్శించిన..విరాహత్ అలీ



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజాకవి, సాహిత్యకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కె.శివారెడ్డి కుమారుడు శంభూరెడ్డి రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, దిల్‌సుఖ్ నగర్ గడ్డిన్నారలోని శివారెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విరాహత్ అలీతో పాటు టీయూడబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని శివారెడ్డిని సంతాపం తెలిపి పరామర్శించారు

## తెలంగాణ భాషకు ప్రతీక కాళోజి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).తెలంగాణ భాష యాసకు గౌరవాన్ని తెచ్చి ప్రతీకగా నిలిచిన కాళోజి తెలంగాణ ప్రజలకు ఆరాధ్యుడని ప్రజాభారతి అధ్యక్షుడు బోళ్ల హనుమంతు అన్నారు. ప్రజా కవి కాళోజి జయంతిని పురస్కరించుకొని ప్రజాభారతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతకంతా తెలంగాణది అని తెలంగాణ యాస ఆంధ్ర పాలకుల పాలనలో వెక్కిరింతకు గురైన సందర్భంలో తెలంగాణ యాస కు గుర్తింపు తెచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు, కోశాధికారి వారాల యాదగిరి, పూర్వ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు, తొర్ర ఉప్పలయ్య ,తొగిటి మనోహరాచారి, గుమిడెల్లి వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, కూరెళ్ల యాకస్వామి, దర్శనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల మాజీ ఎమ్మెల్యే నంబూరు

అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూరైతులను కూటమి ప్రభుత్వం రోడ్డున పడేసిందనిరైతుల ఆత్మహత్యలకు కూటమి ప్రభుత్వమే కారణమనిరైతులకు సకాలంలో యూరియా అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందనిగతంలో హైటెక్ సిటీ ఇప్పుడేమో క్వాంటం అంటున్నాడు చంద్రబాబు అని, రైతులకు పార్టీల రంగు అంటించవద్దనిరైతులు ఏ పార్టీ వారైనా రైతుగా గుర్తించాలనిరెడ్ బుక్ పాలను పక్కనపెట్టి, రైతులపై ధ్యాస పెట్టాలని రైతుల ఆత్మహత్యలను ఆపాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనిగత వైసిపి ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు సకాలంలో అందించారని వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా నష్టపరిహారాన్ని అందించారని పండించిన పంటకు గిట్టుబాటు ధరను గత వైసిపి ప్రభుత్వం కల్పించారనీనేడు కూటమి ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని రైతుల పట్ల పార్టీల వ్యత్యాసం చూడకుండా వారికి న్యాయం చేయాలని వారికి అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోటగున్నల కోలనీలోస్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

చింతపల్లి! రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు కుడుముసారి పంచాయతి కోటగున్నల కోలనీలో సర్వేయర్ హరీష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుజ్జి బాబు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు అందాలని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నమాని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 29వేల 22 రేషన్ డిపో షాపులు ఉన్నపటికీ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 45లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని చింతపల్లి మండలానికే పాత, కొత్త కార్డులు కలిపి 21,394 కుటుంబాలకు నేడు కుడుముసారి పంచాయతిలోనే 862 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు ఈ స్మార్ట్ రేషన్ కార్డు పట్టుకుని ఎక్కడ ఏ రేషన్ డిపో షాపుకి వెళ్ళిన లబ్ధి దారుల కార్డుని క్యూ ఆర్ కోడ్ తో స్కాన్ చేసి రైస్ ఇస్తారని అన్నారు రేషన్ డిపో వద్దకే నిత్యావసర సరుకులు కొనుగోలు చేస్తే కంది పప్పు గానీ పంచదార గానీ తక్కువ ధరకే ఇస్తారని అన్నారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రి మనోహర్,టీడీపీ పార్టీ బూత్ ఇన్చార్జి పాంగి మోహన్ గ్రామ పెద్దలు తాంబేలి సన్యాసిరావు,పాంగి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు

## నాసిరకమైన విత్తనాలు పంపిణీ చేస్తున్న రైతు భరోసా కేంద్రాలు.

## సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బీపాంగి ధనుంజయ్.

కూటమి ప్రభుత్వం రైతులకు సరిపడా విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ చేయలేదని రైతులకు సరిపడా విత్తనాలు అందజేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనంజయ్ డిమాండ్ చేశారు మంగళవారం ఆయన మండలంలోని తాజంగి సచివాలయం పరిధి రైతు భరోసా కేంద్రం వద్ద జరుగుతున్న రాజ్మా చిక్కుళ్ళ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్నీ పరిశీలించారు ఆ సందర్భంగా ఆయనతో మాట్లాడిన రైతులు 5 కేజీల రాజ్మా విత్తనాలు ఇస్తున్నారని ...అవి సరిపోవని అన్నారని తెలిపారు.అంతే కాకిందా చెడిపోయిన విత్తనాలు ఇస్తూన్నారని అవి మొలకొచ్చి పాడైపోయినవి అని చూపించారు అన్నారు. ఇది కాక పురుగు మందులు అదనంగా బలవంతంగా ముట్ట చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో పోడు వ్యవసాయంలో అవి చల్లుతారని ఎవరు పురుగు మందులు వాడరని అవి ఎందుకు బలవంతంగా ఇచ్చి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందని ప్రజలు నమ్మితే.రైతులకు నాసిరకం విత్తనాలు పంచుతూ డబ్బులు తీసుకుని మోసం చేస్తుందని మండిపడ్డారు. ఇది కాకుండా పంట పొలాలకు ఎరువులు వేసే దశకు వచ్చినా రైతుభరోషా కేంద్రాల్లో నేటికి ఎరువులు పంపిణీ చెయ్యలేదని విమర్శించారు తక్షణమే ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాక మంచి రాజ్మా విత్తనాలు పంపిణీ చేసి రైతులకు సరిపడా విత్తనాలు అందజేయ్యాలని కూటమి ప్రభుత్వానికి ధనుంజయ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల నుండి తీసుకున్న డబ్బులు రైతులకు ఇచ్చేయాలని ఎద్దేవాచేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు సీసా ప్రభాకర్,పిట్టల పోతురాజు ఇంకా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సభను విజయవంతం చేద్దాం: ఆలం వెంకట నరసానాయుడు...

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభను సక్సెస్ చేద్దామని జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పిలుపునిచ్చారు. నార్పల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు.పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషంగా ఉన్నారన్నారు.అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సభకు జిల్లాలో ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## వాహన తనిఖీలలో నిమగ్నమైన పోలీసులు

నార్పలలోని నార్పల క్రాస్ వద్ద పోలీసులు వాహన తనిఖీలలో నిమగ్నమయ్యారు ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు, అతివేగం ప్రమాదకరమని ఎస్సై సాగర్ వాహనదారులకు సూచించారు, డ్రైవింగ్ లైసెన్స్ మరియు బండికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు, హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదన్నారు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదన్నారు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి అని లేనిచో చర్యలు తప్పవని వాహనదారులకు చెప్పారు.

## “సూపర్ సిక్స్ సూపర్ హిట్” చేద్దాం తరలిరండి : మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ

కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వము ఏర్పడ్డాక దాదాపు 75 శాతం అమలు చేయడం లో విజయం సాధించిందన్నారు. వృద్యాప్య పెన్షన్ 3 వేలనుండి ఏకంగా 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచడంతో పాటు,సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం,తల్లికి వందనం పథకం ద్వారా కుటుంభంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అందరికి పథకం వర్తింపు చేయడం , శ్రీ శక్తి పథకం లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంలో కూటమి ప్రభుత్వం సూపర్ హిట్టుకొట్టిందన్నారు, పదహారు వేల పైచిలుకు పోస్టులతో మెగా డిఎస్సి ని నిర్వహించిన ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుంతుదన్నారు.అంతే కాకుండా నియోజకవర్గాల వారీగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను,కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ఈ శుభసంధర్భంగా ఈనెల 10 వ తేదీ బుధవారం అనంతపురం నగర శివార్లలోని జిఎంఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించే “ సూపర్ సిక్స్ సూపర్ హిట్ “ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సారి అనంతపురం జిల్లాకు డిప్యూటీ సీఎం హోదాలో విచ్చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొంటున్నారని తెలియజేసారు.జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు ఆహుడా ఛైర్మెన్ శ్రీ టి . సి వరుణ్ ఆదేశాలమేరకు సింగనమల నియోజకవర్గ సమన్మయకర్త సూచనలతో నార్పల మండల నుండి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు ,జనసైనికులు ,పవన్ కళ్యాణ్ అభిమానుకు, కూటమి నాయకులు తరలి వచ్చి సూపర్ హిట్ చేయవలసిందిగా పిలుపునిచ్చారు

## జిల్లా పోలీసు శాఖకు నూతన జాగిలం “రియో” నూతన జాగిలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

:జిల్లా పోలీసు శాఖలో కేసుల చేధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కొత్త జాగిలం “రియో” చేరిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన ఈ ఆడ జాగిలం, విజయవాడ మంగళగిరి హెడ్‌క్వార్టర్స్ 6వ బెటాలియన్‌లో 10 నెలలపాటు ట్రాకింగ్ మరియు పేలుడు పదార్థాలు గుర్తించడం వంటి ప్రత్యేక శిక్షణ పొందింది. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన రియోను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా పరిశీలించి, డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించే జాగిలాల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. డాగ్ స్క్వాడ్ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు రియో తోడ్పడుతుందని ఎస్పీ తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా డాగ్ స్క్వాడ్ కు ఈ జాగిలంతో మొత్తం 8 కి చేరింది. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ, డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ ఆదినారాయణ, డాగ్ హ్యాండ్లర్లు ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ రాజీవ్ రాయ్ మరియు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499